RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ    సంపుటి : 13  సంచిక : 164 గురువారం, అక్టోబర్ 16 2025,    పేజీలు - 8  వెల : 3/-




# జూబ్లీహిల్స్ ప్రచారానికి కేసీఆర్

# గులాబీ బాస్ నేరుగా రంగంలోకి

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్నా కొద్దీ రాష్ట్రంలో రాజకీయం వేడెక్కుతోంది. ఈ ఎన్నికలను ప్రతిష్టా త్మకంగా తీసుకున్న అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్. గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. మరో ప్రధాన పార్టీ బీజేపీ కూడా.. అభ్యర్థిని ప్రకటించి తామేం తక్కువకాదంటోంది. అయితే అందరికంటే ముందుగా అభ్యర్థిని ప్రకటించిన బీఆర్ఎస్ ప్రచారంలో దూసుకెళ్తోంది. ఎలాగైనా సిట్టింగ్ స్థానాన్ని కాపాడు కోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఓ ఆసక్తికరమైన వార్త రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొననున్నట్లు రాజకీయ వర్గాల్లో టాక్ నడుస్తోంది.జూబ్లీహిల్స్ ప్రచారానికి కేసీఆర్జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణ ంతో ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. ఆయన భార్య మాగం టి సునీత గోపీనాథ్‌ను బీఆర్ఎస్ బరిలోకి దింపింది. మంగళ వారం (అక్టోబర్ 14) తమ అభ్యర్థికి.. కేసీఆర్ బీఫామ్ అందజేశారు. ఈ క్రమంలో అధైర్య పడొద్దని సునీతా గోపీనాథ్‌కు.. కేసీ ఆర్ ధైర్యం చెప్పినట్లు తెలుస్తోంది. తాను కూడా జూబ్లీహిల్స్ ప్రచారంలో పాల్గొంటానని కేసీఆర్ హామీ



ఇచ్చినట్లు సమాచారం. జూబ్లీహిల్స్ రోడ్డు షోలో.ఈ ఏడాది ఏప్రిల్‌లో వరంగల్ సమీపం లోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు కేసీఆర్ వచ్చారు. పవర్‌ఫుల్ స్పీచ్ ఇచ్చి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. అయితే ఆ తర్వాత కేసీఆర్ మళ్లీ ప్రజాక్షేత్రంలో కనిపించలేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచా రంలో అడుగుపెట్టబోతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగు తోంది.

వ్యూహాలను ఎప్పటికప్పుడు పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేస్తున్న కేసీఆర్. ఈ నెల 19 జూబ్లీహిల్స్‌లో నిర్వహించే రోడ్డు షోలో పాల్గొంటారని ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు బీఆర్ఎస్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ రోడ్డు షోలో పాల్గొనే విషయాన్ని పార్టీ అధికారికంగా ప్రకటించలేదు. కాగా, కేసీఆర్ ఒక్కసారి వస్తే చాలు అన్న భావనలో పార్టీ శ్రేణులు ఉన్నట్లు తెలుస్తోంది. మరి కేసీఆర్ వస్తారా.. లేక ఈ ఎన్నికలను కేటీఆర్, హరీశ్ రావు ప్రచారంతో సరిపెడతారా అనేది వేచి చూడాలి. అనేక సమీకరణాల తర్వాత కాంగ్రెస్ పార్టీ.. సీనియర్లను పక్కన పెట్టి నవీన్ యాదవ్‌ను రంగంలోకి దింపింది. ఆయనకు మజ్లిస్ మద్దకు కూడా ఉందని టాక్ వినిపిస్తోంది. పలుమార్లు ఇదే స్థానం నుంచి పోటీ చేసిన అనుభవం కూడా నవీన్ యాదవ్‌కు ఉండటంతో. బీఆర్ఎస్‌కు గట్టి పోటీ ఇచ్చేలా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలంటే బీఆర్ఎస్ వ్యూహాలకు పదును పెట్టాలి. కేసీఆర్ ప్రచారంలో పాల్గొంటే.. ప్రజలను ఆకర్షించే అవకాశం ఉంది.

# రూ. 139 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

## అక్రమ ప్రహరీలు, షెడ్లు తొలగింపు

**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రభుత్వ స్థలాలు, పార్కులు, నాలాలు ఆక్రమణలకు గురి కాకుండా హైడ్రా కఠిన చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కొన్ని వందల నిర్మాలను హైడ్రా అధికారులు నేలమట్టం చేశారు. వేల కోట్ల విలువన ప్రభుత్వ భూములను కబ్జా చెర నుంచి విడిపించారు. కాలనీల రోడ్లను ఆక్రమిoచి నిర్మించిన కట్టడాలను కూల్చేశారు. పలువురు పార్కు స్థలాలు కబ్జా చేయగా. వాటిని ప్రభుత్వ ఆధీనంలోకి



తీసుకొచ్చారు. తాజాగా.. రాజేంద్రనగర్ పరిధిలోని బద్వేల్– ఉప్పరపల్లి గ్రామాలలో బుధవారం హైడ్రా ఆధ్వర్య ంలో భారీగా ఆక్రమణల తొలగింపు చేపట్టారు.జనచైతన్య లేఔట్ ఫేజ్ 1, 2లోని కబ్జాకు గురైన 4 పార్కు స్థలాలకు హైడ్రా అధికారులు విముక్తి కల్పించారు. 19,878 గజాల స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న స్థలం విలువ రూ. 139 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. సుమారు 120 ఎకరాల్లో హుడా (ఇప్పుడు హెచ్ఎ ండీఏ) అప్రూవల్‌తో ఏర్పాటు చేసిన జనచైతన్య లేఔట్‌లో పార్కుల స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయంటూ హైడ్రాకు ప్రజావాణి ద్వారా పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. దీనిపై రెవెన్యూ, మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, ఆక్రమణలు జరిగినట్లు ధృవీకరించారు.నిర్ధారణ అనంతరం బుధవారం హైడ్రా సిబ్బంది పోలీసుల సహకారంతో ఆక్రమణలను తొలగించారు. ఆక్రమణదారులు పార్కు స్థలాల్లో నిర్మించుకున్న ప్రహరీలు, షెడ్‌లు, చిన్న గదులను పూర్తిగా కూల్చివేశారు. ఆ తర్వాత తిరిగి ఆక్రమణ జరగకుండా ఉండేందుకు ఆ స్థలాల చుట్టూ ఫెన్సింగ్ నిర్మాణ పనులు చేపట్టారు. ప్రజా ప్రయోజనాలకు కేటాయించిన పార్కులు, ఓపెన్ స్పేస్‌లు, రోడ్లు వంటి స్థలాలను కాపాడటంలో హైడ్రా తీసుకుంటున్న ఈ కఠిన చర్యలు ప్రభుత్వ భూముల ఆక్రమణదారులకు గట్టి హెచ్చరికగా నిలుస్తున్నాయి. స్వాధీనం చేసుకున్న ఈ స్థలాలను త్వరలో అభివృద్ధి చేసి, స్థానిక ప్రజలకు పార్కులుగా అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇక ఇటీవల కూడా హైడ్రా పలు ప్రాంతాల్లో అక్రమ కట్టడాలను నేలమట్టం చేసి ప్రభుత్వ స్థలాలను కాపాడింది. నగర ప్రజల భవిష్యత్తు కోసమే అక్రమ కట్టడాలను కూల్చేస్తున్నట్లు కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు.

# బిహార్‌లో జంగిల్ రాజ్ పాలనను ఇప్పటి యువత చూడలేదు

**బిహార్ :** ప్రధాని నరేంద్ర మోదీ బిహార్ మహిళా బూత్ కార్యకర్తలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. తనను 'సర్' అని పిలవద్దు అని, 'భయ్యా' అని పిలవాలని సూచించారు. మహిళా శక్తే తన అతిపెద్ద బలం, కవచం, ప్రేరణ అని అన్నారు.నవంబర్14న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ప్రకటించినప్పుడు– ఎన్‌డీఏ విజయాన్ని సాధిస్తుందని, దీని ద్వారా బిహార్ మరో దీపావళిని జరుపుకుంటుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో మన పార్టీ విజయం సాధించడంలో మహిళలదే కీలక పాత్ర అని పేర్కొన్నారు. నమో యాప్ ద్వారా బిహార్? బీజేపీ కార్యకర్తలతో వర్చువల్‌గా మాట్లాడిన ప్రధాని మోదీ, మహిళలు బయటకు వచ్చి ఓటు వేయాలని, పాటలు, పాడుతూ, తాళాలు కొడుతూ అందరినీ ప్రోత్సహించాలని కోరారు. "ఈసారి బిహార్‌లో డబులు దీపావళి జరుపుకోనుంది. మొదట జీఎస్టీ సంస్కరణల కారణంగా ప్రజలు నవరాత్రి మొదటి రోజున దీపావళి జరుపు కున్నారు. ఇప్పుడు అక్టోబర్ 20న కూడా జరుపుకుంటారు. కానీ ఈసారి నవంబర్ 14న ఎన్‌డీఏ విజయాన్ని దీపావళిగా జరుపుకునే మూడ్?లో బిహార్ ఉంది. బిహార్ సోదరీమణులు, కుమార్తెలు ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తారు."– ప్రధాని మోదీ"అక్టోబర్ 23న భాయ్ దూజ్ రోజున బిహార్ లోని బీజేపీ బూత్ లెవల్ కార్యకర్తలు అందరూ తమ బూత్?ల్లో సోదరీమణుల కోసం ప్రత్యేక



కార్యక్రమాలు నిర్వహించాలి. వారి వారి ప్రాంతాల్లో 'లఖ్‌పతి దీదీ', 'డ్రోన్ దీదీ'లను గౌరవించాలి" అని మోదీ కోరారు.విజయమే లక్ష్యంగా పనిచేయండి!బిహార్ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి విజయమే లక్ష్యంగా పనిచేయాలని ప్రధాని నరేంద్ర మోదీ బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్రం, నితీశ్ కుమార్ ప్రభుత్వాలు ప్రారంభించిన పథకాల గురించి ప్రతి ఇంటికీ వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా "ఎన్‌డీఏ కూటమి, బిహార్ రాష్ట్ర ప్రజలు కలిసికట్టుగా ఉంటే, సుపరిపాలన అందించే ప్రభుత్వం ఏర్పడుతుంది" అని ప్రధాని మోదీ ఓ నినాదాన్ని ఇచ్చారు.వర్చువల్‌గా బిహార్ బీజేపీ కార్యకర్తలతో మాట్లాడిన ప్రధాని, పార్టీ విజయాన్ని నిర్ధరించడానికి ప్రతి బూత్‌ను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాల గురించి ప్రతి కుటుంబానికి తెలియజేయాలని బూత్ లెవల్ కార్యకర్తలకు దిశానిర్దశం చేశారు."ప్రతి బూత్ బలంగా ఉన్నప్పుడే పార్టీ గెలుస్తుంది. వాస్తవానికి ప్రతి బూత్? లెవల్ బీజేపీ కార్యకర్త ఒక మోదీయే. అందుకే ప్రభుత్వ పథకాల గురించి నా తరఫున ప్రజలకు హామీ ఇవ్వండి. మీ ప్రాంతంలోని వారందరికీ వివిధ ప్రభుత్వ పథకాల గురించిన వీడియోలను షేర్ చేయండి" అని మోదీ తమ పార్టీ కార్యకర్తలకు సూచించారు.జంగిల్? రాజ్? రానీవద్దు!మోదీ ఒకప్పటి ఆర్‌జేడీ పాలనను ప్రస్తావిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "బిహార్?లో ఒకప్పుడు మావోయిస్టుల ప్రభావం తీవ్రంగా ఉండేది. ఆ జంగిల్ రాజ్ కాలంలో రాష్ట్రంలో ఏం జరిగిందో నేటి యువతకు తెలియదు. కనుక ఆనాటి పరిస్థితులపై యువతకు అవగాహన కల్పించారు. లేకుంటే మావోయిజాన్ని తిరిగి పుంజుకునేలా చేసే ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ప్రమాదం ఉంది. ఆర్?జేడీ, కాంగ్రెస్?ల దుష్ట దృష్టి నుంచి రాష్ట్రాన్ని కాపాడే శక్తి బిహార్ ప్రజలకు మాత్రమే ఉంది." అని మోదీ అన్నారు.

## ఆ అభ్యర్థిని కోచింగ్‌కు అనుమతి ఇవ్వండి



**హైదరాబాద్:** ఎమ్మార్వో కుల ధ్రువీకరణ పత్రం జారీ చేశాక దానిపై తనిఖీ పూర్తికాలేదన్న కారణంతో నిజామాబాద్ జిల్లా ముషల్ మండలం నల్లూరు గ్రామానికి చెందిన ఎస్టీ అభ్యర్థి డీ కార్తీక్ కుమార్‌ను యూపీఎస్సీ కోచింగ్ తరగతులకు అనుమతి ంచకపోవడంపై హైకోర్టు స్పందించింది. రాత పరీక్షలో అర్హత సాధించిన కార్తీక్ కుమార్‌ను తరగతులకు అనుమతిచాలని ఇండియన్ అడి మ్నిస్ట్రేటివ్ సర్వీస్ స్టడీ సరిల్‌ను ఆదేశిస్తూ జస్టిస్ ఈవీ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎ స్టడీ ఆఫ్ సెలెక్ట్ డిస్ట్రిక్ట్స్ ఇన్ తెలంగాణ స్టేట్'అనే అంశంపై గట్టయ్య పరిశోధన చేసి, సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు ఆయన కుపిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని ఎస్టీ సంక్షేమ శాఖను ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ఈ నెల 24కి వాయిదా వేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థిని ప్రకటించిన బీజేపీ

**హైదరాబాద్, అక్టోబర్ 15:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ.. బీజేపీ అభ్యర్థిని ఆ పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. ఈ ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పేరును బీజేపీ బుధవారం ప్రకటించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. దాంతో ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. బీఆర్ఎస్ అభ్య



ర్థి మాగంటి సునీత.. ఈ రోజు అంటే బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. అంతకు ముం దు జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడిలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు.మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. ఎన్నికల ప్రచారంలో తనదైన శైలిలో దూసుకు పోతున్నారు. కానీ అభ్యర్థి ఎంపిక కోసం నియోజకవర్గంలోని పలువురి సీనియర్ల పేర్లను బీజేపీ పరిగణలోకి తీసుకుం ది. అందుకు సంబంధించిన జాబితాను రూపొందించి.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు న్యూఢిల్లీ తీసుకు వెళ్లి.. బీజేపీ అధిష్టానం ముందు ఉంచారు. అధిష్టానం లంకల దీపక్ రెడ్డిని ఎంపిక చేసింది.2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియో జకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ బరిలో దిగి గెలిచారు. అయితే అనారో గ్యం కారణంగా ఆయన ఇటీవల మరణించారు. దీంతో ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివా ర్యమైంది.తాజాగా ఉప ఎన్నిక పోలింగ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఆ క్రమంలో మాగంటి గోపీనాథ్ భార్య సునీతను బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా బరిలో దింపింది. అలాగే నవీన్ యాదవ్ పేరును కాంగ్రెస్ ఖరారు చేసింది. ఇక బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి తాజాగా ప్రకటించింది.ఈ ఉప ఎన్నిక పోలింగ్ నవంబర్ 11వ తేదీన జరగనుంది. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14వ తేదీన కానున్నాయి. అయితే జూబ్లీహిల్స్ ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది ఆ రోజుతో తెలిపోనుంది.

# అభివృద్ధి పాలనకు, అరాచక పాలనకు జరుగుతున్న ఉపఎన్నిక

**హైదరాబాద్, అక్టోబర్ 15:** తెలంగాణలో మరో సారి గులాబీ పార్టీ జైత్రయాత్ర జూబ్లీహిల్స్ నుం చే ప్రారంభం కాబోతున్నదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తమ అభ్యర్థి మాగంటి సునీతకు అన్ని వర్గాల నుంచి మద్దతు వెల్లువెత్తుతున్నదని ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాల మద్దతు, అండతో తమ పార్టీ అభ్యర్థి సునీత ఘన విజయం సాధించబోతున్నదని వ్యాఖ్యానించారు. రెండు సంవ త్సరాల ఈ విఫల కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీ కి బుద్ధి చెప్పడానికి ప్రతి ఒక్కరూ మాగంటి సునీతకు మద్దతు ఇవ్వాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న ఎన్నిక పార్టీల మధ్యలో జరుగుతున్న ఎన్నిక కాదని.. ఈ ఉప ఎన్నిక ఇద్దరు వ్యక్తుల ఎన్నిక కాదని చెప్పారు. ఈ ఎన్నిక పదేండ్ల అభివృద్ధి పాలనకి. రెండు సంవత్సరాల అరాచక పాలనకి మధ్య జరుగుతున్న ఉపఎన్నిక అని పేర్కొన్నారు. పదేండ్ల రైతుబంధు పాలనకు, రెండు సంవత్స రాల రాక్షస పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నిక అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత నామినేషన్‌కు వెళ్ళేము ందు ఈ మేరకు బుధవారం కేటీఆర్ మీడియా తో మాట్లాడారు.



జూబ్లీహిల్స్‌లో ఆడబిడ్డ గెలుపు కోసం రాష్ట్రంలోని కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలు ఎదురుచూస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈమె గెలుపుతోనైనా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.2500 ఇస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. లక్షల మంది రైతన్నలు సునీత గెలుస్తుందని ఆశిస్తున్నారని అభిప్రాయపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, తర్వాత మోసపోయిన యువతి యువకులు ఎన్నికలో కాంగ్రెస్ ను ఓడించేందుకు చూస్తున్నారని విమర్శించారు. తమ ఇళ్లు కూలగొట్టిన అరాచకాలను చూసిన తర్వాత, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలని, ఆ అరాచకాలు ఆగాలని హైదరాబాద్ నగర పేదలు చూస్తున్నారని అన్నారు.

# బీఆర్ఎస్, బీజేపీపై ఎన్నికల కమిషన్‌క్కు ఫిర్యాదు చేస్తాం

**సిద్దిపేట:** హుస్నాబాద్ తిరుమల గార్డెన్‌లో బ్లాక్ కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా ఏఐసీసీ పరిశీలకురాలు జ్యోతి రాథోలే, రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. .హైదరాబాద్‌కు చెందిన ఐపీఎస్ అధికారి పూరణ్ ఉన్నత అధికారుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకోవడం బాధకరమని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజులు గడుస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓట్లు గల్లంతు చేసే సన్నాహానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధి



కోసం మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు బీఆర్ఎస్ అభ్యర్థి సునీతను ఎన్నికల ప్రచారంలో కన్నీరు కార్పిస్తూ. ప్రచారం చేయిస్తున్నారని విమర్శిం చారు. రాజకీయ వేదికలపై ఏడుపులు ఏడవడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. కేటీఆర్, హరీష్ రావులు తమ రాజకీయాల కోసం సునీతను ఇబ్బంది పెడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు.

# మంత్రుల మధ్య వివాదాలు లేవు

**హైదరాబాద్, అక్టోబరు15:** మంత్రుల మధ్య వివాదాలపై మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రుల మధ్య వివాదాలు లేవని స్పష్టం చేశారు. తాను సీన్సియర్ కాంగ్రెస్ వాదినని చెప్పుకొ చ్చారు. తనకి నీచ రాజకీయం చేసే శక్తి లేదు.. యుక్తి అంతకన్న లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. తాను పార్టీని నమ్ముకొని ఉన్నానని క్లారిటీ ఇచ్చారు. హైదరాబాద్‌లో (బుధవారం) ఏబీఎన్ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. పార్టీని



నమ్ముకోకుండా అటు, ఇటు పోయే వ్యక్తిని తాను కాదని స్పష్టం చేశారు.తాను పార్టీని బలోపేతం చేసే వ్యక్తినని చెప్పుకొచ్చారు. దేశంలో ఓట్ల చోరీ జరిగిందని చెప్పిందే కాంగ్రెస్ అని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓడిపోతామనే బీఆర్ఎస్ నేతలు సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ఓటర్ల జాబితా తయారు చేసిందే గత బీఆర్ఎస్ ప్రభుత్వమని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది రామరాజ్యమని అభివర్ణించారు. తెలంగాణలోని ప్రజలందరూ రామరాజ్యాన్ని కోరుకుంటున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# విధి నిర్వహణలో చనిపోయిన మున్సిపల్ కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**- ఆయన కుటుంబానికి రూ 20 లక్షలు ఇచ్చి ఆదుకోవాలి**

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్**




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** విధి నిర్వహణలో చనిపోయిన మున్సిపల్ కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు శంకర్ పల్లి మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో చనిపోయిన మున్సిపల్ కార్మికుడు శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోవాలని, రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు విధులు బహిష్కరించి, పారిశుద్ధ్య కార్మికులు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్న చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్ మాట్లాడుతూ శంకర్ పల్లి పురపాలక సంఘంలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ మంగళవారం రోజున శ్రీనివాస్ అనే కార్మికుడు చనిపోయాడని అన్నారు. అతని కుటుంబాన్ని ఆదుకోవాలని రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అనేకమంది పారిశుద్ధ్య కార్మికులు తమ విధి నిర్వహణలో అనారోగ్యాల పాలై ప్రమాదాలకు గురై చనిపోతున్నారని అయినప్పటికీ మున్సిపల్ శాఖ అధికారులకు ప్రభుత్వ అధికారులకు చీమకుట్టినట్లైనా లేకపోవడం బాధాకరమని అన్నారు. ప్రతి మున్సిపల్ కార్మికునికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా కల్పించాలని అన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. చనిపోయిన మున్సిపల్ కార్మికుడు శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోకపోతే నిరవధికంగా విధులు బహిష్కరించి ఆందోళన, పోరాటాలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు బిసొల్లా రమేష్, కోశాధికారి రాములు, ఉపాధ్యక్షులు కృష్ణ, జవాన్ శ్రావణ్ పారిశుద్ధ్య కార్మికులు, వాటర్ మ్యాన్లు,ఎలక్ట్రిషన్లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పటాన్చెరులో ఎస్ జి ఎఫ్ క్రీడా సంబరాలు

**16 నుండి 18 వరకు రాష్ట్రస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలు**

**తరలి రానున్న 33 జిల్లాల క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు**

**తొలిసారి పటాన్చెరులో రాష్ట్రస్థాయి క్రీడలు**

**ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు**






**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** నేటి నుండి 18వ తేదీ వరకు మూడు రోజుల పాటు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలకు పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానం వేదికగా నిలవబోతోంది. స్వతహాగా క్రీడాకారుడు, క్రీడల పట్ల అత్యంత శ్రద్ధ కనబరిచే పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు మైత్రి మైదానాన్ని సిద్ధం చేశారు. సొంత నిధులతో క్రీడా పోటీలతోపాటు, క్రీడాకారులకు ఉచిత వసతి, భోజనం, ట్రోఫీలు, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యే క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందిస్తున్నారు. 33 జిల్లాల నుండి 400 మంది క్రీడాకారులు, 60 మంది శిక్షకులు, 160 మంది వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడ సంబరాల్లో పాల్గొనబోతున్నారు.. మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా వాలీబాల్, కబడ్డీ అంశాలలో ఈ పోటీలు జరగనున్నాయని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం తమ అదృష్టం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దాలన్న సమున్నత లక్ష్యంతో మొట్టమొదటిసారి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి పోటీలకు పటాన్చెరును వేదికగా నిలపడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వంతో పలుమార్లు చర్చించిన అనంతరం తమకు ఈ అవకాశం లభించింది. పటాన్చెరులో మొట్టమొదటిసారి జరగబోతున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను తిలకించేందుకు పెద్ద ఎత్తున క్రీడాభిమానులు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అతి త్వరలో మహిళల కబడ్డీ జాతీయ పోటీలకు పటాన్చెరు వేదికగా నిలవబోతుందని తెలియజేసేందుకు సంతోషకరంగా ఉంది. నియోజకవర్గంలోని ప్రతి క్రీడాకారుడిని రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యేలా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.

# బుద్ధి శ్రీనివాస్ సూచన తో ప్రభుత్వ, రెవెన్యూ తీరు పై జవహర్ నాగర్ బీజేపీ నిరసన కార్యక్రమం

**- ఖాళికోటా కమలాకర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మా దహనం**





**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నాగర్ మున్సిపాలిటీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ సూచన మేరకు జవహర్ నగర్ బిజెపి పశ్చిమ శాఖ అధ్యక్షులు కళికోట కమలాకర్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ లో పేదల ఇండ్ల కూల్చివేతలపై కాంగ్రెస్ ప్రభుత్వం మరియు రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తూ పేద ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.జవహర్ నగర్ పేదల ఇండ్ల విషయంలో ప్రభుత్వం మరియు అధికారులు మానవతా దృక్పథం తో మెలగాలి అని నాయకులు కోరారు.ఎన్నిసార్లు జ్యోతిబాపూలే ప్రజాదర్బాల్లో, కలెక్టర్ ఆఫీస్ ప్రజాధర్బాల్లో, మున్సిపల్ కార్పొరేషన్ లో జవహర్ నగర్లో ఇల్లు నిర్మించుకోవడానికి ఇంటి పర్మిషన్ ఇవ్వాలని వినతి పత్రాలు ఇచ్చిన స్పందించని కాంగ్రెస్ అధికార ప్రభుత్వం.. దాదాపు మూడు లక్షల పైచిలుకు నివసించే జవహర్ నగర్ ప్రజలకు,.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను కేవలం 130 పైచిలుకు కొద్ది మందికి మాత్రమే ఇచ్చి సామాన్య ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుంది అని బీజేపీ నాయకులు దుయ్యబట్టారు.బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పేదల ఇల్లు కూల్చివేతలకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చ్ఛేయడం జరిగింది.మరియు మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంటనే ఈ కూల్చివేతలను ఆపి వేయించాలి.అలాగే పేదల జీవితాలతో చెలగాటం ఆడవద్దు . అధికారంలో ఉన్నవారు వెంటనే ఇంటి పర్మిషన్లు ఇప్పించాలి అని రంగుల శంకర్ మరియు నాయకులు డిమాండ్ చేశారు. జవహర్ నగర్లో దాదాపు 35 సంవత్సరాల క్రితం కూలి నాలి చేసుకుని జీవనం కొనసాగించే నిరు పేదలు ప్రభుత్వ స్థలంలో పూరి గుడిసెలు నిర్మించుకొని నివసిస్తున్న క్రమంలో అప్పుడు కూడా ప్రభుత్వ అధికారులు ఇబ్బందులు పెడితే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం పేదలకు అండగా ఉండి జవహర్ నగర్ లోని వివిధ బస్తీలను కాపాడి నిలబెట్టడం జరిగింది.గత కొద్ది రోజులుగా రెవెన్యూ అధికారులు వివిధ కారణాలతో పేదల ఇళ్లపై నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తూ ఇళ్ల కూల్చివేతలకు పాల్పడడం విచారకరం.జవహర్ నగర్ ప్రత్యేక గ్రామ పంచాయతీగా 20 సంవత్సరాలు, ఆ తరువాత 5 సంవత్సరాలకు పైగా మున్సిపల్ కార్పొరేషన్ గా ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇంటి టాక్స్ లు, కరెంటు బిల్లులు, నీటి బిల్లులు కడుతూ నివసిస్తున్నారు.దాదాపు 100కు పైగా బస్తీలుగా ఏర్పడి దాదాపు 3 లక్షల వరకు జనాభా ఉన్న జవహర్ నగర్ లోని ప్రజలు ఇంకా అభద్రతభావం లోనే ఉన్నారు.ఇప్పటికైనా ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇస్తూ శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని మరియు అధికారులను జవహర్ నగర్ ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నాం,. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలకు అండగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నాం అని బీజేపీ నాయకులు ఖాళీకోట కమలాకర్ ,రంగుల శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంతోష్ గుప్తా, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు లిఖిత యాదవ్, స్థానిక జవహర్ నగర్ బిజెపి ప్రధాన కార్యదర్శులు వేపుల సన్నీ, ముచ్చర్ల యాదగిరి, ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, మాజీ ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్, బిజెపి కార్యదర్శులు నవీన్ కురుమ, ఓరుగంటి లత, బీజేవైఎం మాజీ అధ్యక్షులు రామ్ నాయక్, బీజేవైఎం ఉపాధ్యక్షులు శశాంక్ సింగ్ రాహుల్, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ రెడ్డి, గిరిజన మోర్చా అధ్యక్షులు రాజు నాయక్, బిజెపి మహిళా మోర్చా నాయకురాలు జ్యోతి, కార్యవర్గ సభ్యులు శివప్రసాద్, పోచప్ప, పాల్గొన్నారు.

# బొల్లారంలో శ్రీ హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**- నూతన రామ మందిర నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ**





**బొల్లారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** బొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ రామ మందిరం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం బొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ హనుమాన్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దైవభక్తిని పెంపొందించడంలో దేవాలయాల నిర్మాణాలు ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 200 దేవాలయాలు నిర్మించడం జరిగిందని తెలిపారు.

# ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్ పై శిక్షణా

**- ఎన్.శంకర్ మండల విద్యాధికారి**










**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట బుధవారం రోజున సదాశివపేట పట్టణంలో గల జీనియస్ స్కూల్ లో భౌతిక శాస్త్రం టీచర్స్ కు ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ పై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలియజేశారు. ఇందులో ముఖ్యం గా తరగతి గదిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను ఏ విధంగా ఉపయోగించాలి,ఎలక్ట్రానిక్ వలయాలలో ఆర్డియానో మైక్రో కంట్రోలర్ ని ఎలా ఉపయోగిస్తారో, డాటా సైన్స్ మరియు పైతాన్ లాంగ్వేజ్ గూర్చి వివరించాలన్నారు. దీని ద్వారా విద్యార్థులు సాంకేతికంగా అభివృద్ధి చెంది సులభంగా పాఠ్యాంశాలను నేర్చుకోగలుగు తారన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో ఆర్పీలుగా కాన్పోపాత్ర,శ్రీదేవి, జీనియస్ స్కూల్ కరస్పాండెంట్ రఘువర్ధన్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రీతి, భవిత కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ మరియు భౌతిక శాస్త్రం టీచర్స్ పాల్గొన్నారని

# పిల్లలకు తల్లి పాలే ఆరోగ్యం







**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** పిల్లలకు తల్లి పాలనే అందించాలని ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ అమర్ సింగ్, వైద్య అధికారి జోస్నా దేవి అన్నారు. తూప్రాన్ పట్టణంలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసోత్సవం కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమం ను ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ గర్భిణిలు, తల్లులు సరైన సమతుల ఆహారం తీసుకోవడం వల్ల గర్భంలో ఉన్న శిశుతో పాటు తల్లి ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే పాలిచ్చే తల్లులు కూడా అన్ని రకాల ఆహార పదార్థాలు తీసుకోవాలి బాలింతలు ఎటువంటి పత్యాలు పాటించాల్సిన అవసరం లేదు అని తెలియజేశారు. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు తల్లి పాలతో పాటు అదనపు ఆహారం పెట్టాలని తెలియజేసారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ శివకుమారి మాట్లాడుతూ తల్లులు సరైన ఆహారం తీసుకున్నప్పుడే ఎనీమియాను తగ్గించి ఆరోగ్యంగా ఉండవచ్చు అని తెలియజేశారు. కిషోర బాలికగా ఉన్నప్పుడే సరైన ఆహారం తీసుకోవాలి సూచించారు. పరిసరాలు పరిశుభ్రత, స్వచ్ఛమైన త్రాగునీరు ముఖ్యమని, లోప పోషణ ఉన్న పిల్లల్ని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు తల్లులు సరైన ఆహారం తినిపించడం తో పాటు ఆరోగ్య పరిక్షలు చేయించడం చాలా ముఖ్యమని తెలియజేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు,ఆరు నెలల నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థుల కు నిర్వహించిన పోటీ పరీక్ష లో విజేతలైన విద్యార్థుల కు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమానికి సమత, పల్లవి, టీచర్ విజయ, సుజాత, మెప్మా ఆర్పీలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గర్భవతులు, బాలింతలు, ఇతరులు, కిశోర బాలికలు పాల్గొన్నారు

# మొలకలచెరువు నకిలీ మద్యం కేసులో మరో కీలక పరిణామం




**చిత్తూరు, అక్టోబరు15:** మొలకలచెరువు నకిలీ మద్యం తయారీ కేసు లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో అరెస్టై మదనపల్లి జైల్లో రిమాండ్‌లో ఉన్న పదిమంది నిందితులను ఎక్సైజ్ పోలీసుల కస్టడీకి అనుమతించింది తంబళ్లపల్లి కోర్టు. అయితే, మూడు రోజుల కస్టడీకి న్యాయస్థానం అనుమతించింది. కోర్టు అనుమతితో (గురువారం) ఉదయం తమ కస్టడీలోకి తీసుకోనున్నారు ఎక్సైజ్ పోలీసులు.నకిలీ మద్యం తయారీ కేసులో పదిమంది నిందితులని ఈనెల 5వ తేదీ అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారు. వీరిని సమగ్ర విచారణ నిమిత్తం తమ కస్టడీకి ఇవ్వాలని వారం రోజులకు ముందే తంబళ్లపల్లె కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు ఎక్సైజ్ పోలీసులు. ఇవాళ(బుధవారం) విచారణ అనంతరం మూడు రోజుల కస్టడీకి అనుమతించింది న్యాయస్థానం. ఇప్పటివరకు మొత్తం 23 మందిపై కేసు నమోదు చేయగా.. 15 మంది నిందితులని అరెస్ట్ చేశారు పోలీసులు. ఈ కేసులో మరో 8 మంది నిందితలు అరెస్ట్ కావాల్సి ఉంది.

# షర్మిలా మతి తప్పి మాట్లాడటం మానుకో యామిని శర్మ స్ట్రాంగ్ కౌంటర్



**విజయవాడ, అక్టోబరు15:** ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకి బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. షర్మిల మతి తప్పి మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. 2.0 అనేది గబ్బర్ సింగ్ ట్యాక్స్ కాదని.. గ్రేట్ సిస్టమ్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్ అని అభివర్ణించారు. (బుధవారం) విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు యామిని శర్మ.జీఎస్టీ 2.0.. భారత్ ఆర్థిక స్వావలంబనకు పునాది అని ఉద్ఘాటించారు. జీఎస్టీపై షర్మిల మాట్లాడింది అర్థం లేని రాజకీయ పిచ్చి ప్రచారం మాత్రమేనని ధ్వజమెత్తారు. జీఎస్టీ 2.0 సామాన్యులపై పన్ను భారాన్ని తగ్గించి.. చిన్న వ్యాపారాలకు సులభతరం చేస్తూ, రాష్ట్రాలకు మరింత ఆర్థిక స్వాతంత్ర్యం ఇస్తోందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌కి ఇవి ఎందుకు కనిపించవని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలకి అభివృద్ధి కన్నా అబద్ధాల మీద రాజకీయాలు చేయడం అలవాటని విమర్శించారు యామిని శర్మ.ప్రత్యేక హోదా పేరు చెప్పి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్‌నేనని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించిన కాంగ్రెస్‌కి ప్రత్యేక హోదా గురించి మాట్లాడే హక్కు లేదని ఫైర్ అయ్యారు. కూటమి ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి హోదాని ఆచరణలో చూపిస్తోందని స్పష్టం చేశారు. కర్నూలులో జరుగబోయే జీఎస్టీ 2.0 ఉత్సవం కేవలం సభ కాదని.. ఇది రాష్ట్ర ఆర్థిక శక్తి పునరుద్ధరణ వేడుక అని అభివర్ణించారు. ఈ సభలో ప్రజలతో కలిసి ఆర్థిక సంస్కరణల సంబురాలు చేయాలని యామిని శర్మ పేర్కొన్నారు.

# అందుకే గూగుల్‌పై జగన్ అండ్ కోకి కోపం



**నెల్లూరు, అక్టోబరు15:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడసం చలన వ్యాఖ్యలు చేశారు. గూగుల్‌పై జగన్ మోహన్ రెడ్డి, ఆయన బ్యాచ్‌కు అంత కడుపు మంట ఎందుకని ఫైర్ అయ్యారు. విశాఖకు గూగుల్ రావడాన్ని వైసీపీ తప్పా అందరూ స్వాగతిస్తున్నారని చెప్పుకొ చ్చారు. నెల్లూరు వేదికగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. గూగుల్‌లో 6093 అని కొడితే జగన్ రెడ్డి జైలు జీవితం మొత్తం బయటకొస్తోందని సెటైర్లు గుప్పించారు.గూగుల్ టేకవుట్ టెక్నాలజీ ద్వారా వైఎస్ వివేకానందరెడ్డిని హత్య చేసిన వారిని సీబీఐ గుర్తించిందని తెలిపారు. జగన్ రెడ్డి అండ్ కో గుట్టు రట్టు చేసిందని గూగుల్‌పై కోపం పెంచుకొని ఉంటారని విమర్శించారు. రాజా ఆఫ్ కరప్షన్ అని కొట్టినా జగన్ చరిత్రనే గూగూల్ చూపిస్తోందని ఎద్దేవా చేశారు. తండ్రిని అడ్డుపెట్టుకుని వేల కోట్లు దోపిడీ చేసిన అవినీతి చరిత్ర బయటకు వస్తోందని.. అందుకునే గూగుల్ అంటేనే కడుపు మంటతో జగన్ అండ్ కో రగిలిపోతున్నారని దెప్పిపొడిచారు. రూ.1.33 లక్షల కోట్లతో గూగుల్ ఏపీకి రావడం చాలా గొప్ప విషయమని ఉద్ఘాటించారు.

# లిక్కర్ షాపుల వద్ద కొత్త రూల్స్



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో కల్తీ మద్యం నియంత్రణకు అనేక చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. నకిలీ మద్యాన్ని అరికట్టేందుకు లిక్కర్ షాపులు, బార్ల వద్ద అసలైన, నాణ్యమైన మద్యం విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఏపీ ఎక్సైజ్ శాఖ పలు నిబంధనలను అమల్లోకి తీసుకువచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఇకపై లిక్కర్ షాపుల వద్ద మద్యం బాటిళ్లను ఎలా పడితే అలా అమ్మడానికి వీల్లేదు. మద్యం బాటిల్ మీద ఉన్న క్యూఆర్ కోడి స్కాన్ చేసిన తర్వాతనే మద్యం అమ్మకాలు జరపాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి ఏపీ ఎక్సైజ్ శాఖ ఇప్పటికే లిక్కర్ షాపు యజమానులు, బార్ల యజమానులకు ఆదేశాలు జారీ చేసింది.మరోవైపు నకిలీ మద్యాన్ని గుర్తించేందుకు ఏపీ ప్రభుత్వం యాప్ తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ పేరుతో మొబైల్ అప్లికేషన్ అందుబాటులోకి తెచ్చింది.ఈ యాప్ ద్వారా మద్యం బాటిల్ మీద ఉన్న క్యూఆర్ కోడ్‌ను తప్పనిసరిగా స్కాన్ చేయాల్సి ఉంటుంది. అలా స్కాన్ చేయగానే ఆ మద్యం ఎక్కడ తయారైంది, ఎటు నుంచి ఎటు వెళ్లిందనే వివరాలు తెలుస్తాయి. ఈ నేపథ్యంలో లిక్కర్ షాపులు. బార్ల వద్ద మద్యం బాటిల్ స్కాన్ చేయడం తప్పనిసరి. అమ్మేముందు లిక్కర్ షాపు యజమానులు మద్యం బాటిల్ స్కాన్ చేసిన తర్వాతనే విక్రయించాల్సి ఉంటుంది. అలాగే తమ వద్ద విక్రయించే మద్యం.. క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా నాణ్యమైనది, నిజమైనదని ధ్రువీకరించాం..

# డబుల్ ఇంజిన్ కాదు బులెట్ ట్రైన్‌లా దూసుకెళ్తున్నాం



**అమరావతి, అక్టోబర్ 15:** చరిత్ర సృష్టించాలి అంటే అది చంద్ర బాబు వల్లే సాధ్యం అవుతుందని మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ. గూగుల్ డేటా సంస్థ విశాఖకు రావడం చాలా గర్వంగా ఉందన్నారు. 'మా లక్ష్యం ఒకటే. ఒకటే రాజధాని' అని స్పష్టం చేశారు. ఎకరా భూమి 5 లక్షలకు 300 వందల ఎకరాలు ఇచ్చామని.. అన్ని ప్రాంతాలను సమగ్ర అభివృద్ధి చేస్తామన్నారు. ఎలక్ట్రానిక్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ మారబోతోందన్నారు. గ్రేటర్ విశాఖ 10 ఏళ్లలో గణనీయంగా అభివృద్ధి సాధించిందని వెల్లడించారు. స్పీడ్ ఆఫ్ బిజినెస్‌కు కేర్ ఆఫ్ అడ్రస్‌గా ఆంధ్రప్రదేశ్ ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ఏపీకి పరిశ్రమల రాక.గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చిందని. ఇప్పుడు గూగుల్ పెట్టు బడులతో విశాఖ రూపురేఖలు మార్చబోతుందని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద ఏపీకి పరిశ్రమలు తరలివ స్తున్నాయన్నారు. కేవలం డేటా సెంటర్ మాత్రమే కాదని. ఏఐకి సంబంధించిన అనేక కంపెనీలు విశాఖకు వస్తున్నాయని అన్నారు. గూగుల్ పెట్టుబడి వల్ల లక్ష మందికిపైగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయని చెప్పారు. సెప్టెంబర్ 2024లో గూగుల్ ప్రతినిధులు విశాఖ వచ్చినప్పుడు వారితో సమావే శమయ్యానని.. గూగుల్ ప్రతినిధులకు డేటా సెంటర్ స్థలాన్ని చూపించామని వెల్లడించారు. ఇది జరిగిన నెలరోజుల్లో యూఎ స్‌కు వెళ్లి గూగుల్ క్లౌడ్ నాయకత్వాన్ని కలిసినట్లు తెలిపారు. 2024 నవంబర్‌లో గూగుల్ ప్రతినిధులు సీఎం చంద్రబాబును కలిశారని.. ఇదే అంశంపై ప్రధాని మోదీ, కేంద్రమంత్రి నిర్మలతో సీఎం చంద్రబాబు అనేకసార్లు భేటీ అయ్యారని చెప్పుకొచ్చారు. అనేక చర్చల తర్వాత ఇంత పెద్ద పెట్టుబడి సాధ్యమైందన్నారు. భారీ పెట్టుబడులపై అన్నిచోట్ల చర్చలు జరుగుతున్నాయన్నారు మంత్రి.20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం.నవంబర్‌లో మరిన్ని శుభవార్తలు ఉంటాయని ప్రకటించారు మంత్రి లోకేష్. బెంగుళూరులో ఉండలేమంటూ కొన్ని సంస్థలు చేస్తున్న ప్రకటనలకు సంబంధించి ఏపీలో వచ్చే నెలలో శుభవార్తలు ఉంటాయన్నారు. ఇతర రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ పనిచేస్తుంటే ఏపీలో మాత్రం డబుల్ ఇంజిన్ బులెట్ ట్రైన్ వేగంతో దూసుకెళు తున్నామన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ లాంటి సంస్థలకు 99 పైసలకు భూముల లీజుకు ఇవ్వటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన కోసమే ఇలా చేస్తున్నామని వివరించారు. ప్రిజనరీకి విజనరీకి మధ్య తేడా ప్రజలు గమనించాలన్నారు. విజనరీ ఆలోచనలకు హైదరాబాద్ ఓ ఉదాహరణగా చెప్పుకొచ్చారు. పరిశ్రమల్ని తరిమేయటం, వచ్చే పరిశ్రమల్ని అడ్డుకోవటమే ప్రిజనరీ ఆలోచన అంటూ మంత్రి లోకేష్ వ్యాఖ్యలు చేశారు.వాటిని నమ్మే పరిస్థితి లేదు.ఐదేళ్లలో గూగుల్ మొత్తం 15బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోందని తెలిపారు. ఇతర రాష్ట్రాలకంటే భిన్నంగా ప్రత్యేక రాయితీలు ఇస్తున్నామన్నారు. గూగుల్‌తో ఒప్పందానికి నెల రోజుల కాలవ్యవధి పెట్టుకున్నామని.. ఒక నెల సమయం అదనంగా పట్టిందని తెలిపారు. డేటా సెంటర్లు, ఏఐ విధానాలకు తగ్గట్టుగా విద్యా వ్యవస్థ సిలబస్‌లో మార్పులు తెస్తున్నామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టొద్దంటూ వైసీపీ పేటీఎం బ్యాచ్‌లు పెట్టే తప్పు డు మెయిల్స్ ఇప్పుడు పెట్టుబడిదారులు ఎవ్వరూ నమ్మే పరిస్థితి లేదన్నారు. డేటా సెంటర్ అంటే ఏంటో గత కోడిగుడ్డు మంత్రికి తెలుసా అంటూ మంత్రి లోకేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# ప్రధాని మోదీ ఏపీ పర్యటనలో అప్రమత్తంగా ఉండాలి




**కర్నూలు జిల్లా, అక్టోబరు15:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ కర్నూలు జిల్లా పర్యటనలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశించారు. పోలీసు అధికారులు ప్రణాళిక ప్రకారం సమన్వయంతో పని చే యాలని దిశానిర్దేశం చేశారు. ప్రధాని పర్యటన సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రధాని మోదీ పర్యటనపై కర్నూలు జిల్లా పోలీసు కార్యా లయంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా బుధవారం సమీక్ష సమా వేశం నిర్వహించారు.ఈ సమీక్షలో అడిషనల్ డీజీ ఎన్.మధు సూదన్ రెడ్డి, ఐజీ శ్రీకాంత్, డీఐజీలు కోయ ప్రవీణ్, గోపీనాథ్ జెట్టి, సెంథిల్ కుమార్, సత్యయేసు బాబు, ఫక్కీరప్ప కాగినెల్లి, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. ప్రధాని మోదీ పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరు గకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యల ఏర్పాట్లపై డీజీపీ పలు సూచనలు చేశారు. ఎవరికీ ఇబ్బందులు కలుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు.ప్రధాని పర్యటనలో ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రధాని పర్యటన సాఫీగా, ప్రశాంతంగా జరిగేలా గట్టి చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. సామాన్య ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. వీవీఐపీలు వెళ్లేంతవరకు ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు.

# ప్రధాని ఏపీ పర్యటన కొత్త అవకాశాలకు ద్వారమన్న మంత్రి




**కర్నూలు, అక్టోబర్ 15:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (గురువా రం) జిల్లాలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై మంత్రి అచ్చెన్నాయుడు (బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహిం చారు. సహచర మంత్రులు వంగల పూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి , కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష జరిపా రు. వేదిక, భద్రత, పార్కింగ్, నీటి సదుపాయాలపై చర్చించారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చించారు. ప్రతి శాఖ అధికారులు, కూటమి నేతలు సమన్వయంతో పనిచేయాలని సూచనలు చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సభ విజయవంతం కోసం క్షేత్రస్థాయిలో సమర్థ ప్రణాళికలు అమలు చేయాలని తెలిపారు. ప్రధాని పర్యటన రాష్ట్ర అభివృద్ధికి కొత్త అవకాశాల ద్వారమన్నా రు. ప్రజల్లో ఉత్సాహం నింపి సభను చారిత్రాత్మకంగా మార్చా లని పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన దిశా నిర్దేశం అవుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.కాగా. ప్రధాని మోదీ ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కర్నూలు ఎయిర్పోర్ట్‌కు రానున్నారు. అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో సుండిపెంట వెళ్లనున్నారు ప్రధాని. రోడ్డు మార్గంలో శ్రీశైలం భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. ఉదయం 11.15 గంటలకు శ్రీశైలం ఆలయంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను మోదీ దర్శించుకుంటారు. మధ్యాహ్నం 12.10 శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం సుండిపెంటకు చేరుకొని అక్కడ నుంచి హెలికాప్టర్లో నేరుగా నన్నూరు రాగ మయూరి గ్రీన్ హిల్స్ ఎలిప్యాడ్స్‌కు వస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటారు. మధ్యాహ్నం మూడు గంటలకు ప్రధాన మంత్రి బహిరంగ సభ జరుగనుంది. సాయంత్రం 4:05 గంటలకు కార్యక్రమం ముగించుకుని కర్నూలు ఎయిర్ పోర్ట్‌కు వెళ్లనున్న ప్రధాని మోదీ.. అక్కడ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

# వైసీపీ కోడిగుడ్డు తెస్తే టీడీపీ గూగుల్ తెచ్చింది



**గన్నవరం, అక్టోబర్ 15:** గూగుల్ సంస్థ ఆంధ్రప్రదేశ్ రావడం గర్వ కారణమని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బుధవారం గన్నవరంలో స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ.. వైసీపీ కోడిగుడ్డు తెస్తే.. టీడీపీ గూగు ల్‌ను తెచ్చిందన్నారు. యంగెస్ట్ స్టేట్‌గా ఉన్న ఆంధ్రప్రదేశ్ నేడు గూగుల్ రాకతో హైఎస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ స్టేట్‌గా మారిందన్నారు. గతంలో బొబ్బట్లు, అప్పడాలు, పచ్చళ్లు కంపెనీలను తీసుకొచ్చిన వారికి ఐటి కంపెనీ విలువ ఏం తెలుసంటూ వైసీపీ నేతలకు ఆయన చురకలంటించారు.కాల్ సెంటర్లు కూడా తీసుకు రాలేని మాజీ మంత్రి డేటా సెంటర్ గురించి మాట్లాడడం విచిత్ర ంగా ఉందని వైసీపీ నేతను ఎద్దేవా చేశారు. అమెరికాలోని లౌడన్ కౌంటీ లాగా ఏపీకి గూగుల్ రాకతో టెక్ ఎకానమిక్ పవర్ హౌస్‌గా విశాఖపట్నం మారబో తోందంటూ సంతోషం వ్యక్తం చేశారు. 20 లక్షల ఉద్యోగాలను మంత్రి లోకేష్ ఇస్తున్నా రని. వాటిని అడ్డుకోవడమే పనిగా వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. గూగుల్ రాకను వ్యతిరేకిస్తు న్నారో, స్వాగతిస్తున్నారో స్పష్టంగా చెప్పాలంటూ వైసీపీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. రూ. 5 వేల కోట్లు టర్నోవర్ ఉండే కేడీసీసీ బ్యాంక్‌కు తాను చైర్మన్ అయిన తర్వాత.. రూ. 9 వేల కోట్లకు పెంచి దేశంలోనే నెం.1 స్థానంలో నిలిపానని ఆయన వివరించారు.కానీ 12 మంది డీసీసీబీ చైర్మన్‌ల పదవీ కాలాన్ని జగన్ రెడ్డి పొడిగించి తన పదవిని మాత్రం రెన్యూవల్ చేయ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాష్ట్రాభివృద్ధిపై జగన్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి అది అంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. అందుకే గూగుల్ రాకపై ఆయన నోరు మెదపడం లేదన్నారు. గూగుల్ రావడం వలన ప్రయోజనాలపై వైసీపీలోని ఏ మేధావితో అయినా తాను చర్చకు సిద్ధమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ సవాల్ విసిరారు.

# పదేళ్లలో ఏపీ రూపురేఖలు మారిపోతాయ్




**విజయవాడ, అక్టోబర్ 15:** ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రజాప్రతినిధుల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మం త్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 16 సీట్లు టీడీపీకి పట్టం కట్టారని. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా అంతా కలిసి పని చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలతో పాటు, ఏపీలోనూ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసేలా కార్యక్రమాలు చేయాలని నిర్ణయిం చామని తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ డేటా సెంటర్‌కు విశాఖ వేదిక కావడం గొప్ప విషయమని.. అమెరికా తర్వాత ఏపీకే ఈ డేటా సెంటర్ రాబోతుందని తెలిపారు. సముద్ర గర్భం ద్వారా కేబుల్ వేసి, ప్రపంచం మొత్తం లింక్ చేయబోతున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి వల్ల తెలుగు వాడి ప్రతిష్ట విశ్వ వ్యాప్తం అవుతోందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఐటీ విప్లవం తీసుకు వచ్చినప్పుడు చంద్రబాబును అందరూ విమర్శించారని గుర్తుచేశారుఇరవై ఏళ్లల్లో హైదరాబాద్ ఎలా అభివృద్ధి చెందిందో అందరూ చూశారన్నారు. ఇప్పుడు పదేళ్లల్లో ఏపీ స్వరూపం మొత్తం మారిపోతుందని తెలిపారు. రాయలసీమలోని అనేక ప్రాంతాలలో పరిశ్రమలు ఏర్పాటుకు అనేక మంది ముందుకు వస్తున్నారన్నారు. చంద్రబాబు సారథ్యంలో అన్ని ప్రాంతాలను సమంగా అభివృద్ధి చెందుతాయన్నారు. ఇన్ని మంచి పనులు చేస్తుంటే... ఏపీకి పెట్టుబడులు పెట్టడం జగన్‌కు నచ్చడం లేదని విమర్శించారు. అందుకే వారి పార్టీల నాయకులతో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కోడి గుడ్డు పెట్టాలి, పొదగాలి అన్న మాజీ మంత్రి అమర్‌నాథ్‌కు అసలు మాట్లాడే అర్హత ఉందా అని అన్నారు. నవంబర్ 15న ఇన్వెస్ట్‌మెంట్ మీట్ విశాఖలో జరగబోతోందని.. ఆర్థిక రాజధానిగా విశాఖ ఆదర్శంగా నిలవబోతుందని అన్నారు మంత్రి.సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజల సంక్షేమానికి సీఎం పెద్ద పీట వేశారన్నారు. ఇవన్నీ చూడలేక రాష్ట్రంలో అస్థిరిత పరిస్థితిని తీసుకువచ్చేందుకు వైసీపీ కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. నకిలీ మద్యం విషయంలో జనార్ధన్ ఇచ్చిన స్టేట్‌మెంట్ అందరూ చూశారని.. తప్పకుండా త్వరలోనే అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# 57 మందితో జేడీయూ తొలి జాబితా



**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను నితీష్ కుమార్ సారథ్యంలోని జేడీయూ బుధవారంనాడు ప్రకటించింది. 57 మంది అభ్యర్థులతో ఈ జాబితా విడుదలైంది. సొనాబార్సా నుంచి రత్నేష్ సదా, మోర్వా నుంచి విద్యాసాగర్ నిషద్, ఎక్మా నుంచి ధుమాల్ సింగ్, రాజ్‌గిర్ నుంచి కౌశల్ కిషోర్ వంటి ప్రముఖులు బరిలో ఉన్నారు. పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలకు కూడా టిక్కెట్ లభించింది.కేబినెట్ మంత్రి విజయ్ కుమార్ చౌదరి (సరై రంజన్), నరేంద్ర నారాయణ్ (ఆలంనగర్), నిరంజన్ కుమార్ మెహజా (బిహారిగంజ్), రమేష్ రిషి దేవ్ (సింఘేశ్వర్), కవితా సాహ (మధేపుర), గందేశ్వర్ షా (మహిషి), అతిరేక్ కుమార్ (కుషేశ్వర్‌స్థాన్) పోటీలో ఉన్నారు. ఇతర ప్రముఖుల్లో అనంత్ కుమార్ సింగ్ (మోకామ), శ్యామ్ రజక్ (ఫుల్వారి), మదన్ సాహ్ని (బహదూర్‌పూర్), శ్రీ భగవాన్ సింగ్ కుష్వాహ (జగదీష్‌పూర్), కోమల్ సింగ్ (గైఘాట్) ఉన్నారు.నియోజకవర్గాల్లో మార్పులుఈసారి టిక్కెట్ల కేటాయింపుల్లో పలు నియోజకవర్గాల్లో మార్పులు కూడా చోటు చేసుకున్నాయి. అమన్ భూషణ్ హజారి టిక్కెట్ కేన్సిల్ చేసి కుష్వేశ్వర్‌స్థాన్ నుంచి అతిరేక్ కుమార్‌కు సీటు ఇచ్చారు. బార్ బిఘ నుంచి సుదర్శన్ టిక్కెట్‌ను ఉపసంహరించుకు న్నారు. ఆ స్థానంలో ఎవరు పోటీ చేస్తారనేది అధికారికంగా ఇంకా ప్రకటించ లేదు. టిక్కెట్ల కేటాయింపుల్లో పార్టీ నేతల్లో అసంతృప్తులు సైతం వ్యక్తమవుతున్నాయి. ఎన్డీయే కూటమిలో పెరుగు తున్న ఉద్రిక్తతలను ఈ పరిణామాలు సూచిస్తున్నా యని చెబుతున్నారు. ఎన్డీయే కూటమిలో ప్రధాన భాగస్వామ్య పక్షాలైన బీజేపీ, జేడీయూ చెరో 101 స్థానాల్లో పోటీ చేస్తుండగా, లోక్ జన్‌శక్తి (రామ్ విలాస్) 29 చోట్ల, హెచ్ఏఎం, ఆర్ఎల్ఎం చెరో 6 చోట్ల పోటీ చేస్తున్నాయి. నవంబర్ 6,11 తేదీల్లో పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

# ఏడో తరగతి ఫెయిలైన డిప్యూటీ సీఎం పై గొప్ప వైద్యుడిని బరిలో దించాం




**బీహార్ :** బీహార్ లో అసెంబ్లీ ఎన్నికల సందడి జోరందుకుంది. అన్ని పార్టీల నేతలు అభ్యర్థుల ఎంపికలో బిజీబిజీగా ఉన్నారు. ఈ విషయంలో జన్ సురాజ్ పార్టీఒక అడుగు ముందే ఉంది. మొత్తం 243 స్థానాలకుగాను ఇప్పటికే రెండు జాబితాల్లో 116 మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది.ఈ నేపథ్యంలో జన్ సురాజ్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కిశోర్‌ను పట్నాలో మీడియా పలుకరించింది. ఎన్నికల్లో మీరు వ్యక్తిగతంగా ఎందుకు పోటీ చేయడం లేదని ప్రశ్నించింది. అన్ని స్థానాల్లో తన పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడమే తన లక్ష్యమని, తాను ప్రత్యేకంగా పోటీ చేయాల్సిన అవసరం లేదని అన్నారు.బీహార్‌లో అధికారమే లక్ష్యంగా తాము బరిలో దిగుతున్నామని పీకే చెప్పారు. ఈ ఎన్నికల్లో 243 స్థానాలకుగాను 150 స్థానాలు గెలువాలన్నది తమ టార్గెట్ అన్నారు. 150 స్థానాలకు ఒక్క స్థానం తగ్గినా తాము ఓడినట్లుగానే పరిగణిస్తామని ధీమా వ్యక్తంచేశారు. తమ పార్టీ నుంచి గొప్పగొప్ప వ్యక్తులను బరిలో దించుతున్నమన్నారు.తారాపూర్ నియోజకవర్గంలో జన సురాజ్ పార్టీ తరఫున ఓ గొప్ప వైద్యుడిని బరిలో దించామని ప్రశాంత్ కిశోర్ తెలిపారు. ఏడో తరగతి ఫెయిలైన డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరిని ఈ ఎన్నికల్లో ఆ వైద్యుడు ఓడించి తీరుతారని అన్నారు. బీజేపీ నాయకుడైన సామ్రాట్ చౌదరి ఎన్డీయే కూటమి తరఫున మరోసారి తారాపూర్ నుంచి పోటీచేస్తున్నారు.

# బెదిరింపులు నాకేం కొత్త కాదులే ఆర్ఎస్ఎస్‌పై ఇక పోరాటమే




**బెంగళూరు:** ఆర్ఎస్ఎస్ కు సంబంధించి తాను చేసిన వ్యాఖ్యలపై బెదిరింపు కాల్స్ వస్తున్నాయని, ఇవి తమ కుటుంబానికి కొత్తవి కాదని, తన పోరాటాన్ని ఆపేది లేదని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కుమారుడు, కర్ణాటక ఐటీబీటీ శాఖల మంత్రి ప్రియాంక్ ఖర్గే అన్నారు. బెంగళూరులో ఆయన మీడియాతో మాట్లాడిన ఆయన.. గత ప్రభుత్వంలోనూ మా ధ్వని వినిపించినప్పుడు బెదరింపు కాల్స్ వచ్చాయన్నారు. నా తండ్రి మల్లికార్జున ఖర్గేకు ల్యాండ్‌లైన్‌కు ఫోన్ చేసి పలుమార్లు బెదరించారన్నారు. ఇప్పటికీ సఫ్దర్‌జంగ్ పోలీస్ స్టేషన్‌లో కేసు కొనసాగుతోందన్నారు.బెంగళూరు సదాశివనగర్ ఇంటి ల్యాండ్‌లైన్‌కు పలుమార్లు ఫోన్ వచ్చిందన్నారు. ఇటువంటి బెదరింపు కాల్స్‌కు భయపడేది లేదన్నారు. తనకు మాత్రం నిరంతరంగా వాట్స్‌పకాల్స్, హెచ్చరికలు వస్తూనే ఉంటాయన్నారు. ఎఫ్ఐఆర్ నమోదుకు అవకాశం ఉన్నా ఇవి ఎన్‌క్రిప్టిడ్ కాల్ కావడంతో ఎక్కడనుంచి వచ్చాయనేది గుర్తించడం కష్టతరమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భయపడలేదని అధికారంలో ఉన్నప్పుడు వెనకడుగు వేయడం ఎందుకన్నారు. ఆర్ఎసఎస్ కొన్ని సంఘాలు తత్వసిద్ధాంతాల గురించి మండిపడ్డారు. నూరేళ్ల కిందటే ఇలాంటి బెదిరింపులు ఉన్నాయన్నారు.మహాత్మాగాంధీని బలిగొన్నారని, అంబేద్కర్‌ను ముగించేందుకు ప్రయత్నించారన్నారు. ఆర్ఎస్ఎస్?కు వందేళ్ల చరిత్ర ఉంటే కాంగ్రెస్ 135 ఏళ్ల చరిత్ర కల్గిన పార్టీ అన్నారు. తాను ఒంటరి కాదని, సిద్ధాంతాల ఆధారంగా ఉంటాయన్నారు. బుద్ధ, బసవ, అంబేడ్కర్ సిద్ధాంతాలు పాటిస్తామని, రాజ్యాంగంపై అపార నమ్మకం ఉందన్నారు. ఆర్ఎసఎస్ తత్వ సిద్ధాంతాలలో అందరికీ అవకాశ ం లేదన్నారు. బహిరంగ ప్రదేశాలలో ఏ కార్యక్రమం జరపాలన్నా అనుమతులు అవసరమని, ఏ పార్టీకైనా ఈ నిబంధన ఉంటు ందన్నారు. పదిమంది కర్రలు పట్టుకుని రోడ్డెక్కుతామంటే అనుమతులు ఉండాలన్నారు.కర్రలు తిప్పుతూ వస్తుంటే ప్రభుత్వ ం మౌనంగా ఉండాలా. అన్నారు. తాను పిలుపునిచ్చి అంబేద్కర్ వాదులంతా నీలం చొక్కాలతో కర్రలు పట్టుకుని ఊరేగుతామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకుం టుందా..? అంటూ ప్రశ్నించారు. వారికెందుకు మినహాయింపు అని ప్రశ్నిం చారు. కొన్ని పోరాటాలు సమైక్యంగా చేయాల్సి ఉంటుందని, మరికొన్ని ఒంటరిగా చేయాల్సి ఉంటుందన్నారు. కర్ణాటక ఉనికిని కాపాడుకునే విషయంలో అందరూ ఒక్కటి కావాలన్నారు. నా వ్యాఖ్యల తర్వాత సీఎం, డీసీఎం, మంత్రులు సంతోష్ లాడ్, దినేశ్ గుండూరావు మాట్లాడారన్నారు. పోరాటం తమ హక్కు అన్నారు.

# బీజేపీ రెండో జాబితా అలీనగర్ నుంచి సింగర్ మైథిలీ ఠాకూర్



**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల రెండవ జాబితాను భారతీయ జనతా పార్టీ బుధవారంనాడు విడుదల చేసింది. 12 మంది అభ్యర్థులు, వారు పోటీ చేసే నియోజకవర్గాలను తాజాగా ప్రకటించింది. ఈసారి టెక్కెట్ దక్కిన వారిలో ఫోక్ సింగర్ మైథిలీ ఠాకూర్ మాజీ ఐపీఎస్ అధికారి ఆనంద్ మిశ్రా తదితరులు ఉన్నారు. అలీనగర్ నియోజకవర్గం నుంచి మైథిలీ ఠాకూర్ పోటీ చేయనుండగా, బక్సర్ నుంచి ఆనంద్ మిశ్రా పోటీ చేస్తారు.బిహార్‌లోని మధుబని జిల్లా బేనిపట్టికి చెందిన మైథిలీ ఠాకూర్ ఇటీవల బీజేపీలో చేరారు. అవకాశం వస్తే తన సొంత నియోజకవర్గం నుంచి బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని ఉందని చెప్పారు. మైథిలీ ఠాకూర్‌ను బిహార్ 'స్టేట్ ఐకాన్'గా కూడా ఎన్నికల కమిషన్ గతంలో నియమించింది. రాష్ట్రానికి సాంస్కృతిక అంబాసిడర్‌గా కూడా గుర్తింపు తెచ్చుకున్నారు. క్లాసికల్, ఫోక్ సంగీతంలో శిక్షణ పొందిన ఆమెకు బిహార్ ఫోక్ మ్యూజిక్‌కు చేసిన సేవలకు సంగీత నాటక అకాడమీ 2021లో ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారం అందజేసింది.కాగా, మైథిలీ ఠాకూర్‌తో పాటు మరో మహిళా అభ్యర్థి ఛోటీ కుమారికి ఛాప్రా సీటును బీజేపీ కేటాయించింది. బీజేపీ మొత్తం 101 స్థానాలకు గాను ఇంతరకూ 83 సీట్లకు అభ్యర్థులను ప్రకటించింది. సోమవారంనాడు తొలి జాబితాలో 71 మంది అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చింది. బిహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతలుగా నవంబర్ 6,11 తేదీల్లో పోలింగ్ జరుగనుంది. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

# నామినేషన్ వేసిన తేజస్వి గెలుపు మాదేనంటూ ధీమా



**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలో-పోటీకి నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ రఘోపూర్ శాసనసభా నియోజకవర్గం నుంచి పోటీకి బుధవారంనాడు నామినేషన్‌వేశారు. వైశాలి జిల్లా హాజీపూర్‌లోని కలెక్టరేట్ కార్యాలయంలో తేజస్వి(35) నామినేషన్ వేశారు. తేజస్వి తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్, తల్లి రబ్రీదేవి హాజరయ్యారు.తేజస్వి యాదవ్ రఘోపూర్ నుంచి వరుసగా రెండుసార్లు గెలిచారు. హ్యాట్రిక్ గెలుపును ఆశిస్తున్నారు. ఈసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో పాటు బీహార్‌ను అభ్యుదయపథంలోకి తీసుకువెళ్లాలని తాను కోరుకుంటున్నట్టు చెప్పారు.ఇంటింటికీ ఒక ప్రభుత్వ ఉద్యోగం నామినేషన్ సందర్భంగా తేజస్వి మాట్లాడుతూ, రఘోపూర్ ప్రజలు తనపై నమ్మకం ఉంచి రెండుసార్లు గెలిపించారని, మూడోసారి కూడా ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నానని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని తాము సంకల్పించామని, బిహార్‌లో నిరుద్యోగితను నిర్మూలిస్తామని అన్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్రాన్ని అభ్యుదయం వైపు నడిపించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. రెండు సీట్లలో పోటీ చేస్తానని కొందరు ప్రచారం చేస్తున్నారని, అయితే తాను రాష్ట్రంలోని 243 సీట్లకు పోటీ చేస్తున్నానని నవ్వుతూ చెప్పారు.జేడీయూ నితీష్‌తో లేదునితీష్ కుమార్ జేడీయూపై తేజస్వి విమర్శలు గుప్పించారు. జేడీయూను లలన్ సింగ్, సంజయ్ ఝూ, విజయ్ చౌదరి నడిపిస్తున్నారని, నితీష్‌తో జేడీయూ ఎంతమాత్రం లేదని తేజస్వి చెప్పారు. ఆ ముగ్గురు నేతలు పార్టీని బీజేపీకి అమ్మేశారని, నితీష్ కుమార్‌ను దెబ్బతీసారని ఆరోపించారు.లాలూ, రబ్రీని గెలిపించిన రఘోపూర్రఘోపూర్ నియోజకవర్గం నుంచి ఆర్జేడీ సుప్రీం లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన భార్య రబ్రీదేవి గతంలో ఎన్నికయ్యారు. బిహార్ ముఖ్యమంత్రులుగా కూడా వారు బాధ్యతలు నిర్వహించారు. కాగా, తేజస్వి మూడోసారి రఘోపూర్ నుంచి నామినేషన్ వేయడంతో ఆయన సన్నిహితులతో పాటు, కుటుంబ సభ్యులు మిసా భారతి (పాటలీ పుత్ర ఎంపీ, పెద్ద సోదరి), రాజ్యసభ సభ్యుడు సంజయ్ యాదవ్ కూడా హాజరయ్యారు. తేజస్వి నామినేషన్ వేసే ముందు పాట్నాలోని లాలూ ఇంటి నుంచి హాజీపూర్ సబ్ డివిజన్ కార్యాలయం వరకూ 40 కిలోమీటర్ల మేర రోడ్‌షో నిర్వహించారు.

# మరణశిక్ష పడిన ఖైదీకి ఆప్షన్ ఇవ్వలేమన్న కేంద్రం



**న్యూ ఢిల్లీ :** మరణశిక్ష పడిన ఖైదీలకు ప్రస్తుతం అనుసరిస్తున్న ఉరితీత విధానాన్ని తొలగించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై బుధవారం సుప్రీంకోర్టు విచారణ జరిపింది. అయితే మరణశిక్ష అమలులో ఉరితీత విధానాన్ని మార్చే ఉద్దేశం లేదని కేంద్రం కోర్టుకు తెలిపింది. దాంతో ధర్మాసనం అసహనం వ్యక్తంచేసింది. కాలానుగుణంగా మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా లేకపోవడమే ఇక్కడ సమస్య అని వ్యాఖ్యానించింది.సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా ఈ పిటిషన్ దాఖలు చేశారు. మరణశిక్ష పడిన ఖైదీకి కనీసం ఉరితీతా? లేదంటే ప్రాణాంతక ఇంజెక్షనా? అనే ఆప్షన్ ఎంచుకునే అవకాశమైనా ఇవ్వాలని పిటిషనర్ తన పిటిషన్‌లో కోరారు. అమెరికాలోని 49 రాష్ట్రాలు మరణశిక్ష అమలులో ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని అనుసరిస్తున్నాయని, దానివల్ల మరణ సమయంలో శిక్షపడ్డ నేరస్థుడికి తక్కువ వేదన ఉంటుందని ఇప్పటికే పలు అధ్యయనాల్లో తేలిందని పిటిషనర్ పేర్కొన్నారు.దాంతో సుప్రీం ధర్మాసనం.. పిటిషనర్ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలలని, దాన్ని పరిగణించేలా చూడాలని ప్రభుత్వ తరఫు న్యాయవాదికి సూచించారు. అయితే పిటిషనర్ సూచన సాధ్యమయ్యేది కాదని, దాన్ని ఇప్పటికే తమ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నామని న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇది విధానపరమైన నిర్ణయమని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం నిపుణుల కమిటీ ఏర్పాటుచేసే అంశాన్ని గతంలో పరిశీలించినట్లు తెలిపారుప్రభుత్వ తరఫు న్యాయవాది సమాధానంపై ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. కాలానుగుణంగా ఎన్నో అంశాల్లో మార్పులు వచ్చాయని, కానీ ప్రభుత్వం మాత్రం ఆ మార్పులను స్వీకరించేందుకు సిద్ధంగా లేదని, అదే ఇక్కడ సమస్యగా మారిందని వ్యాఖ్యానించింది. అయితే ప్రస్తుతానికి దీనిపై తాము ఎలాంటి విధానపరమైన ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొంది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను నవంబర్ 11కు వాయిదా వేసింది.

# 2040 నాటికి తొలి మానవసహిత జాబిల్లి యాత్ర



**న్యూ ఢిల్లీ :**భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తొలి మానవసహిత అంతరిక్ష మిషన్ 'గగన్‌యాన్' 2027 నాటికి సిద్ధం అవుతుందని ఇస్రో వెల్లడించింది. 2040 నాటికి సిబ్బందితో కూడిన చంద్రుడిపై తొలి యాత్ర చేపట్టాలని ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారని ఇస్రో చైర్మన్ వీ నారాయణన్? తెలిపారు. అందుకు అనుగుణంగానే 2040 నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఝార్ఖండ్ రాజధాని రాంచీలోని బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 35 వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.80వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్ల తయారీఅంతరిక్ష రంగ అభివృద్ధి కోసం ప్రస్తుతం ఇస్రో అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు వెల్లడించారు. 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, వాటిలో 80వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్లను తయారుచేయడం, చంద్రుడిపై అధ్యయనం కోసం వీనస్ ఆర్బిటర్ మిషన్ ఏర్పాటు వంటి లక్ష్యాలను ఏర్పరుచుకున్నామని తెలిపారు. అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటిని ఉపయోగించడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమికి తీసుకొచ్చేందుకు 2027లో ప్రతిష్ఠాత్మక చంద్రయాన్-4 ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు ఇస్రో చైర్మన్ వీ నారాయణన్? వెల్లడించారు."2040 నాటికి స్వదేశీ సిబ్బందితో చంద్రుడిపై మిషన్ పూర్తి చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకాలు ఇచ్చారు. దీని ద్వారా మన పౌరులను చంద్రుడిపైకి దింపి సురక్షితంగా తిరిగి తీసుకురావాలి. మోదీ స్పష్టమైన రోడ్‌మ్యాప్‌తో అంతరిక్ష రంగానికి సంస్కరణలు ప్రవేశపెట్టారు. భారతీయ అంతరిక్ష కేంద్రం () 2035 నాటికి అందుబాటులోకి వస్తుంది. అంతరిక్షంలో ప్రారంభ మాడ్యూల్స్ 2027 నాటికి అందుబాటులోకి వస్తాయి. కొన్ని సంవత్సరాల క్రితం అంతరిక్ష రంగంలో కేవలం ఒకటి లేదా రెండు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవి. కానీ, ఈరోజు ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణలపై 300 కంటే ఎక్కువ మంది పనిచేస్తున్నారు. వ్యవసాయం, విపత్తు ప్రతిస్పందన, నిర్వహణ, టెలికమ్యూనికేషన్, రియల్-టైమ్ రైలు, వాహన పర్యవేక్షణలో ఉపగ్రహ ఆధారిత అనువర్తనాల అధ్యయనానికి ఇవి ఉపయోగపడతాయి. 35 సంవత్సరాల క్రితం కంప్యూటర్ విప్లవాన్ని ఎవరూ ఊహించనట్లుగా, అలాగే , రోబోటిక్స్ అంతరిక్ష పరిశోధన తదుపరి యుగాన్ని నిర్వచిస్తాయి"

# పుతిన్ యుద్ధాన్ని ఎందుకు కొనసాగిస్తున్నాడో తెలియదు



**ఉక్రెయిన్:** ఉక్రెయిన్‌లో లో యుద్ధాన్ని కొనసాగించడంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంసతృప్తి వ్యక్తం చేశారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అతిపెద్ద వివాదంగా ఈ యుద్ధాన్ని అభివర్ణించారు. పుతిన్‌తో తనకు చాలా మంచి సంబంధాలు ఉన్నాయని.. బహుశా ఇప్పటికే అలాగే ఉన్నాయని చెప్పుకొచ్చారు. పుతిన్ ఈ యుద్ధాన్ని ఎందుకు కొనసాగిస్తున్నాడో నాకు తెలియదని.. కానీ, యుద్ధం అంత మంచిది కాదన్నారు. అమెరికా అధ్యక్షుడు జెలెన్స్కీతో సమావేశానికి ముందు.. ట్రంప్ వైట్‌హౌస్‌లో అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలేతో జరిగిన ద్వైపాక్షిక సమావేశం అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధం నాలుగు సంవత్సరాలుగా జరుగుతుందని.. ఈ యుద్ధం వారంలోనే పూర్తవ్వాల్సి ఉందని.. రష్యా 1.50లక్షల మంది సైనికులను కోల్పోయారన్నారు. ఇది భయంకరమైన యుద్ధమని.. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జరిగిన మరణాల పరంగా అతిపెద్ద సంఘటనగా పేర్కొన్నారు.

# 57మందితో తొలి జాబితా విడుదల చేసిన జేడీయూ



బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ యునైటెడ్ జేడీ(యూ) బుధవారం 57 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. మొత్తం 101 స్థానాల్లో పోటీ చేయనున్న జేడీయూ, మిత్రపక్షమైన చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని లోక్‌జన్ శక్తి పార్టీ కోరుతున్న 4 స్థానాల్లో సైతం జేడీయూ అభ్యర్థులను ఖరారు చేయడం గమనార్హం.2020 ఎన్నికల్లో జేడీ(యూ) గెలిచిన మోర్వా, సోన్‌బర్సా, రాజ్‌గిర్, గైఘాట్, మతిహాని అసెంబ్లీ స్థానాలను వదులుకోకూడదని నితీశ్ గట్టిగా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అందుకే పదేపదే చర్చలు జరిపినప్పటికీ, ఈ బలమైన నియోజకవర్గాలను వదులుకోవడానికి జేడీ(యూ) ఇష్టపడడం లేదు.వేగంగా పావులు కదుపుతున్న నితీశ్‌బిహార్‌లో మిత్రపక్షం బీజేపీ తమ అభ్యర్థుల జాబితా ప్రకటించిన ఒక్కరోజు తరువాత జేడీ(యూ) తమ తొలి అభ్యర్థుల లిస్ట్‌ను విడుదల చేసింది. వీరిలో ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న ఐదుగురు నేతలు కూడా ఉన్నారు. వీరితోపాటు అనంత్ కుమార్ సింగ్ సహా ముగ్గురు బలమైన వ్యక్తులు, నలుగురు మహిళా అభ్యర్థులు కూడా ఉండడ విశేషం.జేడీ(యూ) మొదటి జాబితాలో చోటు దక్కించుకున్న మంత్రులు ఏయే స్థానాల నుంచి బరిలోకి దిగుతున్నారంటే గ్రామీణాభివృద్ధి మంత్రి శ్రవణ్ కుమార్- నలంద, జలవనరుల మంత్రి విజయ్ కుమార్ చౌదరి - సరైరంజన్, సమాచార, ప్రజా సంబంధాల మంత్రి మహేశ్వర్ హజారి -కల్యాణ్‌పూర్, సాంఘిక సంక్షేమ మంత్రి మదన్ సాహ్ని -బహదూర్‌పూర్, ప్రొహిబిషన్ మినిస్టర్ రత్నేశ్ సదా - సోనబార్సా అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి దిగుతున్నారు.ఇక జేడీ(యూ) మొదటి జాబితాలో నలుగురు మహిళా అభ్యర్థులు ఉన్నారు. వీరిలో కవితా సాహా - మాధేపుర, కోమల్ సింగ్- గైఘాట్, అశ్వమేధ దేవి- సమస్తిపూర్, రవీనా కుష్వాహ - విభూతిపూర్ నుంచి పోటీ చేయనున్నారు. అయితే జేడీయూ ఫస్ట్ జాబితాలోని 57 మంది అభ్యర్థుల్లో 30 మంది కొత్తవారు కావడం గమనార్హం.243 మంది సభ్యులు గల బిహార్ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల్లో బీజేపీ, జేడీ(యూ) చెరో 101 స్థానాల నుంచి పోటీ చేయనున్నాయి. కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్)- 29 సీట్లు, కేంద్ర మంత్రి జీతన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం)- 6 సీట్లు, కేంద్ర మాజీ మంత్రి ఉపేంద్ర కుశ్వాహ సారథ్యంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం)- 6 సీట్లలో పోటీ చేయనున్నాయి.పోటీకి దూరంగా ప్రశాంత్ కిశోర్మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సమయంలో జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని ప్రకటించారు. పార్టీ కోసం ఎన్నికల్లో పని చేస్తానని, పోటీకి దూరంగా ఉంటున్నట్లు తెలిపారు.

# అఫ్గాన్‌కు స్నేహహస్తంలో దౌత్యనీతి

ప్రపంచం చాలా విస్తృతం అయిన ప్రాంతం. ఎవరితో అయినా మంచిగా ఉండడమే అవసరం. దౌత్యనీతి కూడా అంతే. ఫలానా వారి కూటమిలో ఉన్నాం కనుక ఇతరులతో సంబంధ బాధవ్యాలు వద్దనుకునే రోజులు కావివి. ఎవరితో అయినా అంటే పొరుగుదేశాలతో సత్సంబంధాలు నెరపాల్సిందే. అఫ్గనిస్తాన్‌లో తాలిబన్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఆ దేశ విదేశాంగ మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖీ ఇటీవల భారత్ రావడం, ఆ దేశం కూడా సత్సంబంధాలు కోరుకోవడానికి సూచికగా చూడాలి. మనం ఇరుగుపొరుగుతో మంచిగా ఉండాలని చూడడంలో తప్పులేదు. పాక్‌తో కూడా స్నేహహస్తం చాచినా అందిపుచ్చుకోలేని దౌర్భాగ్యం పాక్ పాలకులది. వారు భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న క్రమంలో ఇటీవల ఆపరేషన్ సిందూర్ తో గట్టిగా బుద్ది చెప్పాం. అయినా దాని గుణం మారడం లేదు. ముఖ్యంగా తాలిబన్లకు పాక్‌తో గొడవులు ఉన్నాయి. మనతో ఎలాంటి గొడవు లేవు. ఈ క్రమంలో మనతో బంధం పటిష్టం చేసుకోవాలని, మన సాయం పొందాలని అఫ్గనిస్తాన్ కోరుకుంటోంది. దీనిని అంగీకరించడం ద్వారా పాక్‌కు చెక్ పెట్టే అవకాశం వచ్చింది. అఫ్గాన్‌తో స్నేహం వల్ల ప్రయోజనాలే తప్ప నష్టం లేదని విదేశాంగ నిపుణులు కూడా చెబుతు న్నారు. ఇదో రకంగా వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు. అలాగే చైనా, అమెరికాలకు చెక్ పెట్టే అవకాశం కూడా ఉంది. నిజానికి ఏ దేశ దౌత్య నీతి అయినా దాని సొంత ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుంది. అన్ని దేశాలూ స్వీయ ప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకుంటాయి. రష్యాతో చమురు బేరంపై అమెరికా కక్షకట్టినా మనం పెద్దగా పట్టించుకోలేదు. సుంకాలు విధించినా మనం బెదరలేదు. ఇప్పుడు అమెరికాకు మెల్లగా తెలిసి వస్తోంది. భారత్ పవర్ ఏమిటో ట్రంప్ రుచి చూస్తున్నారు. ఈ క్రమంలో తాలిబాన్లతో చిగురిస్తున్న భారత మైత్రి కూడా అంతే. మనతో స్నేహం కోసం వచ్చిన వారిని కాదనలేం. అలాగే తాలిబన్ ప్రభుత్వాన్ని ఇప్పటికీ గుర్తించలేదు. ఓ రకంగా చెప్పాలంటే ఇదొక ఆసక్తికరమైన పరిణామంగానే చూడాలి. దీనిని కొందరు రాజకీయం చేస్తూ...తాలిబన్లతో జతకట్టడమేంటని విమర్శలు చేస్తున్నారు. ఇది వారి సంకుచిత ఆలోచనలను సూచిస్తుంది. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇలా వ్యవహరించడమేంటని దేశంలోని కొందరికి సహజంగా అశ్చర్యం కలిగించవచ్చు. కానీ విదేశాంగ విధానంలో ఇదో గొప్ప ముందడుగుగా చూడాలి. అఫ్ఘానిస్తాన్‌లోని తాలిబాన్లకు పాలానుభవం తక్కువ. మతఛాందసమే వారి ఎజెండా. అయితే దేశంలో ఇది సాగినా ప్రపంచంలో సాగదు. అందుకే వారు కూడా చెలిమి కోసం పరితపిస్తున్నారు. ఈ కారణంగానే వారు పాక్‌తో వైరం కారణంగా భారత్‌కు చేరువవుతున్నారు. అఫ్ఘానిస్తాన్ తాలిబాన్ల ప్రభుత్వాన్ని రష్యా మినహా భారత్‌తో సహా ప్రపంచ దేశాలు ఏవీ ఇప్పటి వరకు గుర్తించలేదు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖీని మోదీ సర్కారు స్వాగతించడం మారుతోన్న దౌత్య సమీకరణాలకు సంకేతంగా చూడాలి. తాలిబాన్లు అనేవారిని సోవియట్ రష్యయాకు వ్యతిరేకంగా పాక్,అ అమెరికా, ఇరాన్, ఇరాక్ లాంటి దేశాలు పెంచి పోషించాయి. అఫ్ఘానిస్తాన్‌లో సోవియట్ సేనలకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి అమెరికాతో సహా పాశ్చాత్య దేశాలన్నీ కలిసికట్టుగా పాక్ సహకారంతో తాలిబాన్లను రూపొందించారు. వీరంతా తిరుగుబాటు చేసి ఆనాటి దేశ అధ్యక్షుడు నజీబుల్లాను పదవీచ్యుతిడిని చేసి ఉరితీసి చంపారు.



తాలిబాన్లకు వ్యతిరేకంగా పోరాడిన అహ్మద్ షా మసూద్‌కు భారత్ అన్ని విధాలుగా సహాయమందించింది. తాలిబాన్ల మొదటి ప్రభుత్వం 1996–2001లో అఫ్ఘానిస్తాన్‌లో పాకిస్థాన్‌కు ఆడింది ఆటగా సాగింది. ఆ తర్వాత అమెరికా, నాటో దేశాల చేతుల్లో కీలు బొమ్మలు అయిన పాలకులు 2021 వరకు అఫ్ఘానిస్తాన్‌ను పరిపాలించినా తాలిబాన్లను నిర్మూలించలేకపోయారు. అమెరికా నిష్క్రమణ అనంతరం 2021లో అఫ్ఘానిస్తాన్‌లో మళ్లీ అధికారాన్ని స్వాధీనం చేసుకున్న తాలిబాన్లు ఈ సారి పాక్ పాలకుల కనుసన్నలలో కాకుండా స్వతంత్రంగా బాహ్య ప్రపంచం వైపు చూడడం మొదలుపెట్టారు. పాకిస్థాన్‌తో విబేధిస్తూ తమ దేశ ప్రయోజనాలకే ప్రాధాన్య మివ్వడం ప్రారంభించారు. దీనికితోడు వారి సరిహద్దు సమస్య తీవ్రంగా ఉంది. ఫక్తూన్ ప్రాంతం తమదని వారు బ్రిటిష్ కాలం నుంచే పోరాడుతున్నారు. ఓ రకంగా బ్రిటిష్ గీసిన సరిహద్దును అఫ్గాన్లు ఎప్పుడూ సమర్థించడం లేదు. అంగీకరించడం లేదు. దాయాది దేశానికి ఊపిరాడనివ్వకుండా చేస్తోన్న తాలిబాన్లతో భారత్ వ్యూహాత్మక స్నేహం మన దేశ ప్రయోజనాలు లక్ష్యంగా ఉన్ననడంలో ఎలాంటి సందేహం లేదు. భారత్‌కు చెప్పుకోదగ్గ ఈ దౌత్య విజయం డోనాల్డ్ ట్రంప్ చేసిన గాయాల తర్వాత ఒక ఉపశమనంగా చూడాలి. గతంలో పాకిస్థాన్ చెప్పినట్లుగా తాలిబాన్ల అధినాయకుడు ముల్లా ఉమర్ నడువగా ఇప్పుడు అతని కుమారుడు, ప్రస్తుత రక్షణమంత్రి ముల్లా యాఖూబ్ మాత్రం భిన్నంగా నడుచుకుంటున్నాడు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి ముత్తఖీ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశం కావడం పాకిస్తాన్‌ను కలవరపరిచిందనే చెప్పాలి. ఓవైపు అంతర్గత దాడులు, వేర్పాటు వాదల విజృంభణ వంటి సమస్యలు ఎదుర్కొంటున్న పాక్ ఈ పరిణామాన్ని ఊహించలేదు. అమెరికాతో జతకట్టిన సంబంరంలో భారత్‌కు పక్కలో బల్లెంగా మారాలని కలలు కంటున్న తరుణంలో ఇది ఓ కొత్త తలనొప్పి అని చెప్పక తప్పదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదా డిని పాకిస్థాన్ పేరు ప్రస్తావిస్తూ అఫ్ఘానిస్తాన్ మాత్రం నిర్ద్వం ద్వంగా ఖండించింది. ఇది మాములు విషయం కాదు. భారత దౌత్యనీతికి విజయం. మొత్తంగా మనకు వ్యతిరేకంగా అమెరికా పాక్‌ను దువ్వడం, అఫ్గాన్ మనకు చేరువ కావడం అన్నది ప్రపంచంలో మారుతున్న సమీకరణాల కు సంకేతంగా చూడాలి. ఇందులో దేశ ప్రయోజనాలే తప్ప మరోటి ఎంతమాత్రం లేదు. అఫ్గాన్ ద్వారా మనం లబ్ది పొందే అవకాశం దక్కడంతో పాటు, పాక్‌కు చెక్ పెట్టేందుకు మరింత బలం చేకూరిందనే చెప్పాలి.

# నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా...

**ప్రజల వద్దకే వెళ్లి వారినే అడుగుతా**
**ప్రజల్లో మమేకం కావడం ద్వారా దారివేస్తా**
**జాగృతి జనం బాట చేపట్టిన కవిత**
**పోస్టర్ ఆవిష్కరణలో సంచలన విషయాలు వెల్లడి**




**హైదరాబాద్,అక్టోబర్15:** జాగృతి జనం బాట పేరుతో కల్వకుంట్ల కవిత తెలంగాణలోని జిల్లాల్లో యాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు. ఓ రకంగా ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా జాగృతిని తీసుకుని వెళ్లే ప్రయత్నంలో ఉన్నారు. అలాగే ఇది బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా చేస్తున్న దండయాత్రగానే చూడాలి. ఈ సందర్భంగా బుధవారం నాడు యాత్రపై మీడియాతో కవిత మాట్లాడుతూ.. నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుందని.. ప్రతి జిల్లాల్లో రెండు రోజులు ఉంటామన్నారు. జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతామని చెప్పారు. జాగృతి జనం బాట పోస్టర్‌ను కవిత విడుదల చేశారు. పోస్టర్‌పై తెలంగాణ తల్లి, జయశంకర్ ఫోటోలు ఉన్నాయి. కేసీఆర్ ఫోటో లేకుండానే కవిత పోస్టర్‌ను విడుదల చేశారు. అంతేకాకుండా కేసీఆర్ ఫోటో తీసేయడానికి కారణాలు కూడా కవిత మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు. సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటా మన్నారు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదు విధానమని వివరించారు. తాము ఉన్నన్ని రోజులు సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గురువులన్నారు. పెద్ద పెద్ద నాయకులను కూడా ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని గుర్తుచేశారు. ప్రజల దగ్గరికి వెళ్ళి సమస్యలు తెలుసుకుంటామని కవిత అన్నారు. కేసీఆర్ ఫోటో లేకుండానే యాత్ర చేస్తామన్నారు కవిత. కేసీఆర్ లేకుండా తెలంగాణ రాలేదని.. అయితే కేసీఆర్ ఫోటో పెట్టుకుంటే నైతికంగా కరెక్ట్ కాదని చెప్పుకొచ్చారు. 'నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా' అని అన్నారు కవిత. జాగృతి పెట్టినప్పుడు కూడా కేసీఆర్ ఫోటో పెట్టలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాగృతి పెట్టినప్పుడు జయశంకర్ ఫోటో పెట్టామన్నారు. కేసీఆర్‌కు పుట్టడం తన అదృష్టమని.. 'మా దారులు వేరే అయినప్పుడు నా లైన్ నేను తీసుకోవడం కరెక్ట్' అని అన్నారు. కేసీఆర్ ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నారని.. ఆ పార్టీ నుండి తనను సస్పెండ్ చేశారని తెలిపారు. నైతికంగా కరెక్ట్ కాదనే కేసీఆర్ ఫోటో తీసేస్తున్నట్లు వెల్లడించారు. దుర్మార్గుల నుంచి చెట్టును కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశానని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. జాగృతి మొదటి నుంచి స్వతంత్రంగా పని చేసిందని.. కేసీఆర్ నుంచి ఒక్క ఆలోచన తీసుకోలేదన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత పార్టీతో జాగృతి అనుసంధానంగా పని చేసిందని వివరించారు. తన సస్పెన్షన్‌కు కారణాలను విశ్లేషించుకున్నానని తెలిపారు. పేగులు తెగేదాక తెలంగాణ కోసం కోట్లాడానని అన్నారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని..సామాజిక తెలంగాణ సాధించుకోలేక పోయామని వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడడం తప్పా అని ప్రశ్నించారు. ఏదో తప్పు మాట్లాడినట్టు చూపించి కుట్ర చేసి బయటకి పంపారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్న రంగం లేదన్నారు. అనేక సమస్యలు తెలంగాణను పట్టి పీడిస్తున్నాయన్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారాన్ని పక్కన పెట్టి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే ఒక్క రూపాయి కూడా తేలేకపోతున్నారని విమర్శించారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఫలితాలు ఇప్పుడు అందడం లేదని కవిత వ్యాఖ్యలు చేశారు. 'పార్టీ వద్దనుకున్నాక పదవి ఎందుకు. చాలా క్లారిటీతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా. రాజీనామా చేసిన తర్వాత కూడా ఆమోదించడం లేదు. రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్ రాజకీయం ఏంటో పార్టీ పెట్టాలో లేదో ఇప్పటికీ క్లారిటీ లేదు. ప్రజలతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటాను. ప్రజలే గురువులు. కాబట్టి ఏం చేయాలో వారినే అడుగుతా. కేసీఆర్‌కు మచ్చ రాకుండా ఉండాలనే ప్రయత్నం చేశాను. కానీ నన్ను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దారులు వేసినప్పుడు ధైర్యం ఉండాలి. బనకచర్ల, గోదావరి జలాలు లాంటి అన్ని అంశాలను మాట్లాడుతాం. యూరియా నుండి బస్సుల దాకా అన్ని రంగాల్లో సమస్యలు ఉన్నాయి. జూబ్లీహిల్స్ చిన్న విషయం. ఉపఎన్నికతో జాగృతికి సంబంధం లేదు' అని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

# అలనాటి గాయని రావు బాలసరస్వతి దేవి అస్తమయం


**● అనేక చిత్రాల్లో పాటలు పాడిన ఘనత ఆమెది**




**హైదరాబాద్,అక్టోబర్15:** అలనాటి గాయని రావు బాలసరస్వతి దేవి (97) అనారోగ్యంతో హైదరాబాద్ మణికొండ లోని స్వగృహంలో బుధవారం ఉదయం 8 గంటలకు తుదిశ్వాస విడిచారు. 1928 ఆగస్ట్ 29న జన్మించిన రావు బాలసరస్వతి గొంతు ఆకాశవాణి సంగీత కార్యక్రమాల తో తెలుగు వారికి సుపరిచితం. ఆకాశ వాణి కార్యక్రమంతో తెలుగు వారికి పరిచ యమయ్యారు. 'సతీ అనసూయ' చిత్రంలో తొలి పాటను ఆలపించారు. తెలుగు, తమిళ, కన్నడ, హిందీతో పాటు పలు భాషల్లో 2000కు పైగా పాటలు పాడారు. బాల సరస్వతి అసలు పేరు సరస్వతిదేవి. చిన్నప్పటి నుంచే పాటలు పాడడంతో అందరూ ఆమెను బాలసరస్వతి అని పిలిచారు. దీంతో ఆమెకు బాలసరస్వతిగా గుర్తింపు వచ్చింది. 'సతీఅనసూయ ధ్రువవిజయం' అనే చిన్నపిల్లలు నటించిన సినిమాలో గంగ పాత్రలో బాల సరస్వతి కనిపించారు. తల్లిదండ్రులకు ఇష్టం లేకపోవడంతో పాటు నటనపై ఆసక్తి లేకపోవడంతో ఆ తర్వాత అవకాశాలు వదులుకున్నారు. సినిమాలలో తొలి నేపథ్య గాయనిగానూ ఆమె ఎంతో పేరు తెచ్చుకున్నారు. 'స్వప్నసుందరి, పిచ్చిపుల్లయ్య, పెళ్ళిసందడి, శాంతి, షావుకారు, దేవదాసు, లైలా మజ్ను, భాగ్యలక్ష్మి, మంచి మనసుకు మంచి రోజులు' తదితర చిత్రాల్లో ఘంటసాల, ఏ.ఎం.రాజా, సౌందర్‌రాజన్, పిఠాపురం నాగేశ్వరరావు, జిక్కి, ఏ.పి. కోమల లాంటి వారితో కలిసి ఆమె పాటలు పాడారు. రావు బాల సరస్వతి అసలు పేరు సరస్వతి. తల్లి తండ్రుల పేర్లు విశాలాక్షి, కావేటి పార్థసారధి. ఆమె తండ్రి గాయకులు, ప్రధానంగా వీణ, సితారు వాయించేవారు. చెన్నై లో కొంత కాలం ఉండి అనంతరం గుంటురుకి మారారు. ఆలకూరు సుబ్బయ్య వద్ద బాల సరస్వతి 1939లో కర్ణాటక సంగీతం మూడు సంవత్సరాలు అభ్యసించారు. ఆపైన బాల సరస్వతిని ఆమె తండ్రి ముంబై తీసుకెళ్ళి, హిందుస్తానీ సంగీత ప్రముఖులైన ఖేల్కర్, సినీ సంగీత దర్శకులు వసంత్ దేశాయ్ వద్ద అభ్యాసం చేయించారు. అలానే మద్రాసులో పిచ్చుమణి అయ్యర్ దగ్గర ఆమె వీణ నేర్చుకున్నారు. సి. పుల్లయ్య దర్శకత్వం వహించిన 'సతీ అనసూయ'లో రావు బాలసరస్వతి గంగ వేషం వేశారు. ఆ యూనిట్ లో ఆమె చిన్నపిల్ల. దానికి ఆకుల నరసింహారావు సంగీత దర్శకులు. చిన్నప్పుడు పాటలు పాడటానికి వెళ్ళినప్పుడు ఆమెను బేబీ సరస్వతి అని పిలిచేవారు. ఆ తర్వాత బాల సరస్వతి అనడం మొదలు పెట్టారు. అదే చివరకు ఆమె పేరు అయిపోయింది. బాల సరస్వతి సుమారు 12 సినిమాలలో బాల నటిగా కనిపించారు. 1943లో ప్లే బ్యాక్ కొత్తగా వచ్చింది. దానికి ముందు ఎవరి పాటలు వారే పాడుకునే వారు. ఆ సమయంలో భాగ్యలక్ష్మి సినిమాకు మొట్టమొదటగా ప్లే బ్యాక్ పాడారు బాల సరస్వతి. పెద్దాయక ఆమె తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషా చిత్రాలలో పాటలు పాడారు. ముఖ్యంగా శ్రీశ్రీ, ఆరుద్ర, కొసరాజు, కృష్ణశాస్త్రి రాసిన పాటలను ఆమె ఎక్కువగా పాడారు.కోలంక జమిందారీకి చెందిన రాజారావు ప్రద్యుమ్న కృష్ణ మహీపతి సూర్యారావు ఆమెను 1944లో వివాహమాడారు. జమిందారీ కట్టుబాట్ల వల్ల, నటిగా సినిమాల్లో పాల్గొనడం తగ్గించారు. రాను రాను సినీ నేపథ్య గాయనిగా ఎన్నో అవకాశాలు వచ్చినా వదులుకోవాల్సి వచ్చింది. అయితే ఆమె ఆకాశవాణి మద్రాసు కేంద్రంలో ఎన్నో లలిత గీతాలు ఆలపించారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ మొదలైన దక్షిణ భారత భాషల్లో సైతం ఎన్నో పాటలు పాడారు. 1974లో విజయనిర్మల దర్శకత్వం వహించిన 'సంఘం చెక్కిన శిల్పాలు' చిత్రంలో ఆమె పాట పాడారు. అదే సమయంలో సి. నారాయణరెడ్డి రాసిన మీరా భజన్స్ నూ గానం చేశారు. అష్టపదులు, తరంగాలు, జావళీలు, తెలుగు మీరా భజనలు, లలిత గీతాలను సాలూరి హనుమంతరావు, సాలూరి రాజేశ్వర రావు, రమేష్, బాలాంత్రపు రజనీకాంత రావు, పెండ్యాల నాగేశ్వర రావు మొదలైన ప్రముఖ సంగీత కర్తల నిర్దేశకత్వరలో ఆమె పాడగా,

# సీనియర్ టీచర్లకు టెట్ తిప్పలు

ఉపాధ్యాయులందరూ సర్వీసులో కొనసాగాలంటే తప్పనిసరిగా రెండేళ్లలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)లో ఉత్తీర్ణులు కావాలని లేదా ఉద్యోగం నుంచి రిటైర్ కావాలని సెప్టెంబర్ 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. అయిదేళ్లలోపు సర్వీసు ఉన్న ఉపాధ్యాయులు కూడా ప్రమోషన్ కావాలంటే టెట్ పాస్ కావాల్సిందేనని కోర్టు వెల్లడించింది. 2010 ఆగస్టు 23కు ముందు దేశవ్యాప్తంగా నియామకమైన ఉపాధ్యాయుల్లో దాదాపు 25 లక్షలమంది టీచర్ల ఉద్యోగాలకు టెట్ గండం పొంచి ఉంది. 'ఉపాధ్యాయులకు ప్రమోషన్ కోసమే కాకుండా సర్వీసులో కొనసాగాలంటే కూడా తప్పనిసరిగా టెట్ పాస్ కావాల'ని చెప్తూనే... రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం మానవతా దృక్పథంతో 'అయిదేళ్ల లోపు సర్వీసు ఉన్న వారికి టెట్ నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు, మిగిలిన వారికి టెట్ పాస్ కావడానికి తీర్పు తేదీ నుంచి రెండేళ్ల సమయం ఇస్తున్నట్లు' సుప్రీంకోర్టు తెలిపింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2011లో విడుదల చేసిన టెట్ మార్గదర్శకాల ఉత్తర్వులు జీవో 51లోని పేరా–11లోనూ, తదుపరి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2015లో విడుదల చేసిన టెట్ గైడ్‌లైన్స్ జీవో




36లోని పేరా–12లోనూ... 23 ఆగస్ట్ 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులు టెట్ ఉత్తీర్ణత నుంచి మినహాయించినట్లు స్పష్టంగా పేర్కొంది. టెట్ రాయడానికి వయోపరిమితి 18 – 44 ఏళ్లుగా నిర్ణయించింది. అందుకే 2010 నాటికి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు మరొక పోస్టు కోసం ప్రత్యక్ష నియామకం ద్వారా డీఎస్సీ/ టీఆర్టీ రాయాలనుకున్నవారు మినహా ఎవరూ గత 15 ఏళ్లుగా టెట్ రాయాలనే ఆలోచనే చేయలేదు.తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ ప్రమోషన్లలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించేందుకు 2024 మే 3న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో పలు ఉపాధ్యాయ సంఘాలు ఢిల్లీ వెళ్లి NCTE చైర్మన్‌కు విన్నవించాయి. దీంతో రాష్ట్ర విద్యాశాఖ కోరిన విధంగా టెట్ ఎవరెవరికి అవసరమో స్పష్టతనిస్తూ ఆ జాతీయ సంస్థ వివరణ ఉత్తర్వులు (F.No. NCTE/23/2024 - Academic Section- HQ%/124856) ఇచ్చింది.

# దొంగ ఓట్లు తెచ్చిందే బీఆర్ఎస్ ఎంపీ ఫైర్

**నిజామాబాద్, అక్టోబర్ 15:** జూబ్లీహిల్స్‌లో ఓట్ల చోరీ జరిగిందని కేటీఆర్ అనటం హాస్యాస్పదమని ఎంపీ అర్వింద్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో దొంగ ఓట్లు తెచ్చిందే బీఆర్ఎస్ పార్టీ అని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో అపార్టుమెంట్‌లో 43 ఓట్లు దొంగ ఓట్లైతే, బోధన్‌లో బీఆర్ఎస్ హయాంలో 42 దొంగ పాస్‌పోర్టులు ఇచ్చిన సంగతి మరిచారా అంటూ వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్, మయన్మార్ దేశస్థులకు గతంలో ఆశ్రయం ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీనే అని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్‌లో డ్రగ్స్, మత్తు పదార్థాల దందాకు తెరలేపింది కేటీఆర్ కాదా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ క్లబ్బుల్లో డ్రగ్స్ సరఫరా చేసింది కేటీఆర్ అని మండిపడ్డారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అంశంలో కాంగ్రెస్ డ్రామాలాడుతోందని ఎంపీ విమర్శించారు. 42 శాతం అమలు ప్రాసెస్ కాంగ్రెస్ సరిగా చేయలేదన్నారు. ఈ అంశంలో బీజేపీని కార్నర్ చేసే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ పరిస్థితి రోజురోజుకీ దిగజారిపోతోందన్నారు. జిల్లాలో ఇటీవల సీఎం



పర్యటనతో ఒరిగిందేమి లేదన్నారు. జిల్లాలో ఆర్వోబీల నిధులు వెంటనే విడుదల చేయకపోతే నిరాహార దీక్ష చేపడతానని.. దీపావళి వరకు రాష్ట్ర ప్రభుత్వానికి సమయం ఇస్తున్నా అంటూ వార్నింగ్ ఇచ్చారు. ఆర్వోబీల నిధులు కేంద్రం ఇచ్చినా. రాష్ట్ర ప్రభుత్వం వాళ్ళ అవసరాలకు వాడుకుందని ఆరోపించారు. గత ప్రభుత్వం వాడుకున్న డబ్బులను కాంగ్రెస్ ప్రభుత్వం రికవరీ చేయాలని.. పనుల కోసం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఆపేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ తన బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని కోరుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గద్దన్నారు. జాతీయ పసుపు బోర్డు కోసం స్థలం అడిగితే ఇవ్వడం లేదని ఎంపీ అర్వింద్ విమర్శలు గుప్పించారు.

# రాష్ట్ర కార్యాలయంలో కొట్టుకున్న బీజేపీ, బీసీ సంఘాల నేతలు



**హైదరాబాద్:** హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఫొటోల విషయంలో బీజేపీ, బీసీ సంఘాల నేతల మధ్య వాగ్వాదం జరగడంతో ఇరువర్గాల నేతలు తన్నుకున్నారు. ఒకరిపై మరొకరు దాడి చేసుకున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, ఎంపీ ఆర్.కృష్ణయ్య వారించేందుకు ఎంత ప్రయత్నించినా వినిపించుకోలేదు. దీనికి సంబంధించిన వీడి యో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.వివరాల్లోకి వెళ్తే.. ఈ నెల 18వ తేదీన బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరేందుకు బీసీ సంఘాల నేతలతో కలిసి ఆర్.కృష్ణయ్య ఇవాళ ఉదయం బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు. పార్టీ అధ్యక్షుడు రాంచ ందర్‌రావును కలిశారు. అనంతరం ఇద్దరూ కలిసి ప్రెస్‌మీట్ నిర్వహిస్తున్న క్రమంలో బీజేపీ, బీసీ సంఘాల నేతల మధ్య వాగ్వాదం నెలకొంది. జూనియర్ అయ్యి ఉండి ఫొటోలకు ఎలా ముందుకు వెళ్తావని గుజ్జా కృష్ణ, గుజ్జా సత్యం ఒకరినొకరు తిట్టుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాలు ఘర్షణకు దిగాయి. ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు.ఆర్.కృష్ణయ్య, రాంచందర్‌రావు ఎదురుగానే ఈ గొడవంతా జరిగింది. కొట్టుకోవడం ఆపేయాలని వారిద్దరూ ఎంత వారించినా వినిపించుకోలేదు. ఈ క్రమంలో సహచర నాయకులు అతి కష్టం మీద అదుపు చేయాల్సి వచ్చింది. దీనికి సంబంధించిన వీడియో ఒకటి బయటకొచ్చింది.

# మాగంటి సునీతని అవమానిస్తారా మంత్రులపై హరీశ్‌రావు ధ్వజం

**హైదరాబాద్, అక్టోబరు 15:** భర్తను కోల్పోయి దుఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానించే విధంగా కాంగ్రెస్‌మంత్రులు మాట్లా డటం దుర్మార్గమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో మాగంటి గోపీనాథ్ గెలిచారని తెలిపారు. దురదృష్టవశాత్తూ గోపీనాథ్‌చనిపోయారని. ఆ కుటుంబాన్ని జూబ్లీహిల్స్ ఉపఎన్నిక లో గెలిపించాలని కోరారు. మాగంటి గోపీనాథ్‌కి పెళ్లికాని ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని పేర్కొన్నారు హరీశ్‌రావు.చిల్లర రాజకీయాలు చేస్తున్నారు.భర్తను కోల్పోయిన భార్య, తండ్రిని కోల్పోయిన పిల్లలు ఎంతో దుఖంలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ సమయంలో కాంగ్రెస్ మంత్రులు మాగంటి సునీతని అవమానించే విధంగా నానా మాటలు మాట్లాడు తున్నారని ధ్వజమెత్తారు. విజ్ఞత మరిచి, విచక్షణ లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు విజ్ఞులని.. మంచి, చెడులని ఆలోచిస్తారని తెలిపారు. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిపించాలని కోరారు హరీశ్‌రావు.(బుధవారం) జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ నుంచి బీఆర్ఎస్ లోకి నేతలు భారీగా చేరారు. హరీశ్‌రా వు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు, కార్యక ర్తలకి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఒక ఆడబిడ్డను ఆశీర్వదించాలనే పలువురు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారని చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి కాంగ్రెస్, బీజేపీ ఏం చేసింది అనేది ఒకసారి ప్రజలు ఆలోచించాలని సూచించారు. తెలంగాణకి కాంగ్రెస్, బీజేపీ ద్రోహం చేశాయని విమర్శించారు హరీశ్‌రావుపేదల ఇళ్లు కూలగొడుతున్నారు.



కాంగ్రెస్, బీజేపీలు చెప్పేదొకటి, చేసేదొకటని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ మొహబ్బత్‌కి దుకాణ్ అని అంటారని.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అంటారని తెలిపారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతోంది ఏమిటి. హైడ్రా పేరిట పేదవారి ఇళ్లు కూలగొట్టడం మొహబ్బత్ దుకాణ్ ఆ. అని ప్రశ్నించారు. బడా బాబుల ఇళ్లు ఎందుకు కూలగొట్టడం లేదని నిలదీశారు. గరీబోళ్ల ఇల్లు కూలగొట్టి వేల కుటుంబాలను రోడ్డుమీదకి సీఎం రేవంత్‌రెడ్డి తెచ్చారని ధ్వజమెత్తారు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డిని రాహుల్ గాంధీ ఎందుకు ప్రశ్నించడం లేదు..? అని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ బిహార్‌లో ఓటు చోరీ అంటున్నారని.జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి మాత్రం ఓటు చోరీ చేస్తుంటే రాహుల్ గాంధీ ఎందు కు మాట్లాడటం లేదని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో రేవంత్‌రెడ్డి ఓటు చోరీ చేయకుండా నిజాయితీగా ఉండాలని చెప్పాల్సిన బాధ్యత రాహుల్ గాంధీకి లేదా అని ప్రశ్నించారు. హరీశ్‌రావు.కాంగ్రెస్ దొంగ ఓట్లని కూడగట్టింది 'జూబ్లీహిల్స్‌లో భర్తను కోల్పోయిన సునీతని ఒడగొట్టాలని.. 20 వేల దొంగ ఓట్లను కాంగ్రెస్ కూడగట్టింది. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని అన్నారు. ప్రతి అక్కకు, చెల్లెకు కాంగ్రెస్ రూ.55,000 బాకీ పడింది. జూబ్లీహిల్స్‌లో మహిళలకు ఒక్కొక్కరికీ రూ.55,000 ఇచ్చి రేవంత్‌రెడ్డి సర్కార్ ఓటు అడగాలి. వృద్ధులకు రూ.4,000 పెన్షన్ ఇస్తా అన్నారని.. ఇవ్వకుండా మోసం చేశారు. ఒక అవ్వకు, తాతకు రూ.44,000 రేవంత్‌రెడ్డి బాకీపడ్డారు. రేవంత్‌రెడ్డి చేసిందేముంది.. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టుడు తప్పా. కేసీఆర్ ప్రతి బస్తీకి బస్తీ దవాఖాన పెట్టారు. హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానాలని కేసీఆర్ ఏర్పాటు చేశారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాల్లో రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం మందులు ఇవ్వలేని పరిస్థితి. బీఆర్ఎస్ హయాంలో గర్భిణులు డెలివరీకి పోతే ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ చేసి కేసీఆర్ కిట్ ఇచ్చి ఆటోలో ఇంటికాడ దిగబెట్టాం. రేవంత్‌రెడ్డి సర్కార్‌లో బతుకమ్మ చీరలు, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు ఇవ్వట్లేదు. కేసీఆర్ హయాంలో 20,000 లీటర్ల నీళ్లు ఉచితంగా ఇస్తే.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి నల్లా బిల్లు వసూలు చేస్తున్నారు. కేసీఆర్ హయాంలో గరీబోళ్లకి నీళ్లు ఉచితంగా ఇచ్చాం. భాగ్యనగరంలో నల్లా సమస్యలు పెరిగాయి. అధికారులు నల్లా బిల్లులు వసూలు చేస్తున్నారు. కాంగ్రెస్‌ని జూబ్లీహిల్స్ ఎన్నికలో ఓడిస్తేనే బుద్ధి వస్తుంది' అని హరీశ్‌రావు విమర్శించారు.

# కాంగ్రెస్ మంత్రుల తీరు దుశ్శాసునుడిని మించిపోయింది

**హైదరాబాద్:** భర్తను కోల్పోయి బాధలో మాగంటి సునీత కన్నీళ్లు పెడితే డ్రామా, సీరియల్ అంటూ అవమానిస్తున్న కాంగ్రెస్ మంత్రుల తీరు దుశ్శాసునుడిని మించిపోయింది అని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎట్లైనా గెలవాలని మహిళలను అవమానించేలా ఘోరమైన సంస్కృతికి తెరలేపింది కాంగ్రెస్ అని ఆయన మండి పడ్డారు. ఇందిరా గాంధీ చనిపోతే చాలామంది కన్నీళ్లు పెట్టుకున్నారు మీ దృష్టిలో



అది కూడా సీరి యల్, డ్రామానేనా? అని ఆర్ఎస్పీ నిలదీశారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడి యాతో మాట్లాడారు.పొన్నం ప్రభాకర్ అన్న మాటలు చూస్తే.. ఇలాంటి మంత్రి కూడా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా అని అనిపిస్తుంది. మాగంటి సునీత కన్నీళ్లు పెడితే డ్రామాలు చేయడం అందరికీ వచ్చు. ఇది సినిమా కాదు సీరియల్ కాదు అనడం సరికాదు. రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయినప్పుడు చాలా మంది కన్నీళ్లు పెట్టారు.. అది కూడా డ్రామాలేనా..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.మాగంటి సునీత జామా మసీదు ఎదుట రోడ్డు మీద నిలబడి కాంగ్రెస్ బాకీ కార్డులు పంచితే కేసు నమోదు చేశారు. ఆమె మసీదులోకి వెళ్లలేదు, రోడ్డు మీద నిలబడి ప్రచారం చేయడం ఏ రకంగా నేరం అవుతుంది. డిప్యూటీ తహసీల్దార్ ఫిర్యాదు చేయగానే వెంటనే మాగంటి సునీత మీద, ఆమె కూతురు చిన్న అమ్మాయి అక్షర మీద కేసు నమోదు చేశారు. అని మెన్షన్ చేశారు.. ఎందుకంటే ఇంకెవరైనా బీఆర్ఎస్ నాయకులు ప్రచారంలో తిరిగితే వారిపై కూడానమోదు చేసి జైళ్లలో వేయాలని చూస్తున్నారు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్ సమీక్ష

**హైదరాబాద్:** సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధాన్యం దిగుబడిలో తెలం గాణ ఆల్ టైం రికార్డ్ సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ వానాకాలంలో రికార్డ్ స్థాయిలో 148.03 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందని తెలిపారు. అధిక దిగుబడి, అధిక కొనుగోళ్ల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమ త్తంగా ఉండాలని ఆయన సూచించారు.ధాన్యం కొనుగోలులో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకార్యాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు ఏర్పాటు చేసుకున్న రవాణా వసతిపై




ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రైతులు ఎక్కడ కుడా నిరీక్షించకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మౌలిక సదుపాయాల కల్పన అంశంలో అత్యవసరం అనుకుంటే అదనపు ఖర్చులకు వెనకాడ వద్దని వివరించారు.ధాన్యం కొనుగోలు వివరాలను సత్వరమే నమోదు చేయాలని మంత్రి ఉత్తమ్ అన్నారు. నమోదు అయిన కొనుగోళ్లకు 48 గంటలలో చెల్లింపులు జరగాలని అధికారులకు ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు అందరూ.. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. ముందుకు వెళ్లాలని సూచించారు. మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ స్పష్టం చేశారు.

# తెలంగాణ కేడర్‌కు నలుగురు ఐపీఎస్‌లు కేటాయింపు

**హైదరాబాద్:** తెలంగాణ కేడర్‌కు నలుగురు ఐపీఎస్ అధికారులను కేంద్రం కేటాయించింది. మధ్యప్రదేశ్‌కు చెందిన అయాషా ఫాతిమా, మహారాష్ట్రకు చెందిన మందారే సోహం సునీల్, రాజస్థాన్‌కు చెందిన మనీషా నెహ్రా, జార?ండ్‌కు చెందిన రాహుల్ కాంత్‌లను కేటాయించగా.. తెలంగాణ హోం స్టేట్‌కు చెందిన అభిజిత్ పాండేను మణిపూర్ కేడర్‌కు, ఎస్ దీప్తి చౌహాన్‌ను యూపీ కేడర్‌కు కేటాయించారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది మహిళా




ఐపీఎస్‌ల సంఖ్య పెరిగింది. 174 మంది ట్రైనీల్లో 62 మంది మహిళలు ఉండగా.. 35.63 శాతంగా నమోదైంది. ఈ ఏడాది పరేడ్ కమాండర్‌గా తమిళనాడు కేడర్‌కు చెందిన అంజిత్ ఏ నాయర్ నాయకత్వం వహించనున్నారు. మొత్తం 174లో పురుషులు 112, మహిళా ఐపీఎస్‌లు 62 మంది ఉన్నారు. ఇందులో పెళ్లయిన మహిళల్లో 13 మంది కాగా.. పెళ్లి కాని వారు 49 మంది ఉన్నారు. పురుషుల్లో 28 మంది పెళయిన వారు కాగా.. 84 మంది పెళ్లి కానివారున్నారు.ఈసారి ఐపీఎస్ సాధించిన వారిలో 25 ఏళ్లలోపు పురుషులు 14 మంది ఉండగా.. మహిళలు ఏడుగురు ఉన్నారు. అలాగే 25 నుంచి 28 ఏళ్ల లోపు వారు మొత్తం 87 మంది ఉండగా.. ఇందులో మహిళలు 37, పురుషులు 50 మంది ఉన్నారు. 28 ఏళ్లు పైబడిన వారు మొత్తం 66 మంది కాగా.. 18 మంది మహిళలు, 48 మంది పురుషులు. 88 మంది వర్క్ ఎక్స్‌పీరియన్స్ ఉండగా.. మహిళలు 24 మంది, పురుషులు 64 మంది ఉన్నారు. గతంలో ఎలాంటి వర్క్ ఎక్స్‌పీరియన్స్ లేనివారు 86 మంది ఉండగా.. పురుషులు 48 మంది, మహిళలు 38 మంది. ఎప్పటిలాగే ఈసారి కూడా ఇంజినీరింగ్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్నవారు 87 మంది ఉన్నారు. సైన్స్ బ్యాక్‌గ్రౌండ్ నుంచి 36 మంది.. ఆర్ట్స్ బ్యాక్‌గ్రౌండ్ నుంచి 29 మంది, ఎంబీబీఎస్ చేసిన ఎనిమిది మంది, కామర్స్ నుంచి ఎనిమిది మంది, లా చేసిన వారు ఆరుగురు ఐపీఎస్‌లు ఉన్నారు.

# నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా కవిత సంచలన ప్రకటన

**హైదరాబాద్, అక్టోబర్15:** జాగృతి జనం బాట పేరుతో కల్వకుంట్ల కవితతెలంగాణలోని జిల్లాల్లో యాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం నాడు యాత్రపై మీడియాతో కవిత మీట్లాడుతూ.. నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుందని.. ప్రతి జిల్లాల్లో రెండు రోజులు ఉంటామన్నారు. జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతామని చెప్పారు. సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటామన్నారు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదు విధానమని వివరించారు. తాము ఉన్నన్ని రోజులు సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గురువులన్నారు. పెద్ద పెద్ద నాయకులను కూడా ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని గుర్తుచేశారు. ప్రజల దగ్గరికి వెళ్ళి సమస్యలు తెలుసుకుంటామని కవిత అన్నారు.అది కరెక్ట్




కాదు.కేసీఆర్ ఫోటో లేకుండానే యాత్ర చేస్తామన్నారు కవిత. కేసీఆర్ లేకుండా తెలంగాణ రాలేదని.. అయితే కేసీఆర్ ఫోటో పెట్టుకుంటే నైతికంగా కరెక్ట్ కాదని చెప్పుకొచ్చారు. 'నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా' అని అన్నారు కవిత. జాగృతి పెట్టినప్పుడు కూడా కేసీఆర్ ఫోటో పెట్టలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాగృతి పెట్టినప్పుడు జయశంకర్ ఫోటో పెట్టామన్నారు. కేసీఆర్‌కు పుట్టడం తన అదృష్టమని.. 'మా దారులు వేరే అయినప్పుడు నా లైన్ నేను తీసుకోవడం కరెక్ట్' అని అన్నారు. కేసీఆర్ ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నారని.. ఆ పార్టీ నుండి తనను సస్పెండ్ చేశారని తెలిపారు. నైతికంగా కరెక్ట్ కాదనే కేసీఆర్ ఫోటో తీసేస్తున్నట్లు వెల్లడించారు. దుర్మార్గుల నుంచి చెట్టును కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశానని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.

# బీసీ సమాజాన్ని మోసం చేస్తున్నారు : రాజాసింగ్

**హైదరాబాద్:** తాజాగా మరోసారి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. 'ఇదేమి రాజ్యం. ఇదేమి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం. తెలంగాణలో ఎన్నికలు జరిగినప్పుడల్లా లేదా ప్రముఖ నాయకుడు వచ్చినప్పుడల్లా, భవిష్యత్తులో ఒక బీసీ తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతాడని అందరూ అంటారు. తెలంగాణలో చిన్న ఎన్నికల గాని పెద్ద ఎన్నికల గాని వస్తే బీసీలనే మర్చి పోతారు.' అని రాజాసింగ్ ఆరోపించారు.'బీసీలు మన తెలంగాణ భారతీయ జనతా పార్టీ లోపట ఎక్కడున్నారో కొద్ది చెప్తారా కిషన్ రెడ్డి. నేను ఇంతకు ముందు ఎప్పుడూ ఎస్సీలు, బీసీలు, ఎస్టీలు లేదా ఓబీసీల గురించి మాట్లాడలేదు. నేను హిందూత్వం గురించి మాత్రమే మాట్లాడుతాను. కానీ నేను ఈరోజు దాని గురించి మాట్లాడటానికి కారణం మీరు ప్రతి ఎన్నికల్లో బీసీ కార్డును ప్లే చేసి, బీసీ సమాజానికి మీరు మోసం చేస్తారు.



అందుకే నేను ఈరోజు చెప్పాల్సి వచ్చింది.' అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై రాజాసింగ్ మరోసారి తన మాటల తూటాలను వదిలారు.అయితే తాజాగా (మంగళవారం) కూడా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపణలు చేశారు. 'కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిజీ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మీరు ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారు? జూబ్లీ హిల్స్ ప్రజలు మిమ్మల్ని అడుగుతున్నారు. బీఆర్ఎసను గెలిపిస్తారా? కాంగ్రెస్‌ను గెలిపిస్తారా..? అని సోషల్ మీడియాలో మిమ్మల్ని జనాలు అడుగుతున్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వస్తుంది. మీ గౌరవం ప్రమాదంలో ఉందా ?' అని రాజాసింగ్ వ్యాఖ్యలు చేశారు.

# గాయని బాల సరస్వతి కన్నుమూత

**హైదరాబాద్, అక్టోబర్ 15:** తెలుగులో తొలి నేపథ్య గాయని బాల సరస్వతి(97) మృతి చెందారు. హైదరాబాద్‌లో ఈ రోజు ఉదయం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆరేళ్ల వయసు ఉన్నప్పటినుంచే బాల సరస్వతి పాటలు పాడడం మొదలుపెట్టారు. తెలుగు, తమిళ, కన్నడ, హిందీతో పాటు పలు భాషల్లో మొత్తం 2000కి పైగా ఆమె పాటలు పాడారు.లలిత సంగీత దిగ్గజంగా పేరుందిన బాల సరస్వతి దేవి 1939లో మహానంద సినిమాతో తెలుగులో తొలి నేపథ్య గాయనిగా గుర్తింపు పొందారు. ఆకాశవాణి కార్యక్రమంతో తెలుగు వారికి



పరిచయమైన బాల సరస్వతి.. 'సతీ అనసూయ' సినిమాలో తొలి పాటను పాడారు. తెలుగు చిత్ర పరిశ్రమ తొలి దశలో అనేక మధుర గీతాలు ఆలపించారు. తెలుగు, తమిళ సినిమాల్లో 1930 నుంచి 1960 వరకు పాటలు పాడటంతో పాటు పలు చిత్రాల్లో ఆమె నటించి మెప్పించారు.

# రోహిత్-విరాట్‌కు ఇదే ఆఖరి సిరీస్ కాదట
# రిటైర్మెంట్‌పై వస్తున్న వదంతులకు బీసీసీఐ క్లారిటీ



టీమిండియా సీనియర్ స్టార్ ప్లేయర్‌లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆస్ట్రేలియాతో జరగబోయే వన్డే సిరీస్ (అక్టోబర్ 19 నుంచి) ద్వారా రీఎంట్రీ ఇస్తున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ఈ రోకో జోడి మళ్లీ కలిసి ఆడటం ఇదే తొలిసారి. అయితే, వన్డే కెప్టెన్సీని శుభ్‌మన్ గిల్‌కు అప్పగించిన తర్వాత, ఈ ఆస్ట్రేలియా సిరీసే రోహిత్, కోహ్లీకి ఆఖరి వన్డే సిరీస్ కాబోతోందని వార్తలు ఊపందుకున్నాయి. ఈ ఊహాగానాలపై బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఆస్ట్రేలియా సిరీస్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల చివరి సిరీస్ కాబోతోం దనే వార్తలను బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పూర్తిగా తిరస్కరిం చారు. కోహ్లీ, రోహిత్ వంటి సీనియర్ ప్లేయర్లు జట్టులో ఉండడం వల్ల తమకు ప్రయోజనకరమని ఆస్ట్రేలియాను ఓడించడానికి ఇది చాలా అవసరమని ఆయన స్పష్టం చేశారు. "రిటైర్మెంట్ ఎల్లప్పుడూ ఆటగాడి వ్యక్తిగత ఎంపిక, బోర్డు నిర్ణయం కాదు" అని ఆయన తేల్చి చెప్పారు. ఈ ఇద్దరినీ తొలగించే ఆలోచనలు బీసీసీఐకి లేవని శుక్లా ప్రకటించారు .విరాట్ కోహ్లీ, హిత్ శర్మ ఇప్పటికే టెస్ట్, టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే వన్డే కెప్టెన్సీని కూడా రోహిత్ నుంచి తీసివేసి, యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్‌కు అప్పగించారు. ప్రస్తుతం రోహిత్ శర్మకు 38 ఏళ్లు. 2027 వన్డే ప్రపంచకప్ నాటికి ఆయన వయస్సు దాదాపు 40 ఏళ్లు అవుతుంది. ఈ కారణాల వల్లే ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత వీరిద్దరిని వన్డే జట్టు నుంచి తప్పిస్తారనే వార్తలు బలంగా వినిపించాయి. అయితే, రాజీవ్ శుక్లా దీనిని కేవలం పుకార్లు మాత్రమే అని కొట్టి పారేశారు.రాజీవ్ శుక్లా ప్రకటనతో బీసీసీఐకి ఈ దిగ్గజాలను తక్షణమే పక్కన పెట్టే ఆలోచన లేదని స్పష్టమైంది. "రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అద్భుతమైన బ్యాట్స్‌మెన్‌లు. వారిని జట్టులో ఉంచుకుని మేము ఆస్ట్రేలియాను ఓడించగలుగుతాం. ఇది వారి చివరి వన్డే సిరీస్ అని చెప్పడం పూర్తిగా తప్పు. వారు ఎప్పుడు రిటైర్ అవ్వాలి అనేది పూర్తిగా వారి వ్యక్తిగత నిర్ణయం" అని శుక్లా తెలిపారు. అయినప్పటికీ, బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ ఈ ప్రకటన చేసినప్పటికీ, ఆస్ట్రేలియా సిరీస్‌లో ఈ ఇద్దరు ఆటగాళ్ల ప్రదర్శన చాలా ముఖ్యం. ఒకవేళ కోహ్లీ, రోహిత్ ఈ సిరీస్‌లో పేలవ ప్రదర్శన చేస్తే, ఆ తర్వాత జరిగే సౌతాఫ్రికా సిరీస్‌కు వారిని సెలక్ట్ చేయడం అనుమానమేనని క్రీడా విశ్లేషకులు చెబుతున్నారు. అందుకే ఈ ఆస్ట్రేలియా సిరీస్ వారి వన్డే భవిష్యత్తును నిర్ణయించే అవకాశం ఉంది.

# సిల్వర్ ఈటీఎఫ్‌లకు బ్రేక్




సిల్వర్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ (ఈటీఎఫ్) పెట్టుబడులకు మెజారిటీ మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ్‌లు) తాత్కాలికంగా విరామం ఇచ్చాయి. యాక్సిస్, కొటక్, యూటీఐ, ఎస్బీఐ, ఐసీఐసీఐ, టాటా.. ఇలా ఒక్కొక్కటిగా సిల్వర్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ (ఎఫ్‌వోఎఫ్) కార్యకలాపాలకు ప్రస్తుతానికైతే బ్రేక్ వేస్తు న్నాయి. మార్కెట్‌లో వెండి ధరల విజృంభణ నేపథ్యంలో మదుప రుల ప్రయోజనార్థమే ఈ నిర్ణయం తీసుకుం టున్నట్టు ఆయా మ్యూచువల్ ఫండ్స్ ప్రకటిస్తు న్నాయి.ఇదీ సంగతి.దేశీయ స్పాట్ మార్కెట్‌లో కిలో వెండి ధర ఏ స్థాయిలో పరుగులు పెడు తున్నదో చూస్తూనే ఉన్నాం. రోజూ వేల రూపా యల్లో రేట్లు ఎగబాకుతున్నాయి. రూ.1.85 లక్షలను తాకింది. ఈ క్రమంలో టాటా సిల్వర్ ఈటీఎఫ్ ఎఫ్‌వోఎఫ్ మంగళవారం స్కీంలో లంప్సం కొనుగోళ్లకు దరఖాస్తు, సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్లు (ఎస్ఐపీ), సిస్టమ్యాటిక్ ట్రాన్స్‌ఫర్ ప్లాన్ల (ఎస్‌టీపీ)ల్లో ట్రేడింగ్, కొత్త రిజిస్ట్రేషన్లను ఆపేస్తున్నట్టు ప్రకటించింది. తమ ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి వస్తుందని చెప్పి ంది. తదుపరి ప్రకటన వచ్చేదాకా ఇంతేనని స్పష్టం చేసింది. అయితే ఇప్పటికే ఎస్ఐపీ, ఎస్‌టీపీల్లో నమోదైన ఇన్వెస్టర్లు షెడ్యూల్ ప్రకారం ట్రేడింగ్ చేసుకోవచ్చన్నది. ఎప్పట్లాగే రిడెంప్షన్లు, సిస్టమ్యాటిక్ విత్‌డ్రాయల్ ప్లాన్లు (ఎస్‌డబ్ల్యూపీలు) నడుస్తాయన్నది. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్‌తోపాటు మరికొన్ని ప్రధాన మ్యూచువల్ ఫండ్స్‌దీ ఇదే మాట. సాధారణంగా బడా ఆర్థిక సంస్థలు, బ్రోకరేజీలు, హై-ఫ్రీక్వెన్సీ ట్రేడింగ్ కంపెనీలు తదితర మార్కెట్ మేకర్లు భౌతిక రూపంలో వెండిని కొని, ఈటీఎఫ్ యూనిట్ల కోసం అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (ఏఎంసీ)తో దాన్ని మార్పిడి చేస్తాయి. అవే ఎక్స్ఛేంజీలపై అమ్ముడు పోతాయి. ఈ విధానం స్పాట్ మార్కెట్ సిల్వర్ ధరలకు అనుగుణంగా ఈటీఎఫ్ ధరలను ఉండేలా చేస్తుంది. కానీ మార్కెట్‌లో భౌతికంగా వెండి సరఫరా, లభ్యత లేనప్పుడు ఈ ప్రక్రియ పనిచేయదు. ఫలితంగా ఈటీఎఫ్ యూనిట్లు గరిష్ఠ స్థాయిల్లో ట్రేడ్ అవుతాయి. ఈ పరిణామం కొత్త మదుపరులకు ముప్పును తెచ్చిపెడుతుంది. ఇలా జరగకుండా ఉండాలనే మ్యూచువల్ ఫండ్స్ కొత్త, భారీగా వచ్చే అదనపు పెట్టుబడులకు బ్రేక్ ఇచ్చాయి.ఎందుకీ చర్యలు?ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, దేశీయ విపణిలో భౌతికంగా వెండి కొరత, అంతరా ్జతీయ మార్కెట్ ధరల కంటే భారతీయ మార్కె ట్‌లో ధరలు ఎక్కువగా ఉండటంతో.. ప్రీమి యం నేరుగా స్కీం నికర ఆస్తి విలువ (ఎన్ఏ వీ)ను ప్రభావితం చేసేలా ఉంటున్నదని టాటా మ్యూచువల్ ఫండ్ అంటున్నది. అందుకే ఈ ఒడిదొడుకులు తగ్గేదాకా ఇన్వెస్టర్ల ప్రయో జనార్థం సిల్వర్ ఈటీఎఫ్‌ల్లోకి ఇన్వెస్టర్ల ప్రవేశానికి తాత్కాలికంగా బ్రేక్ వేస్తున్నట్టు చెప్తున్నది. కాగా, ప్రస్తుతం అంతర్జాతీయ మార్కె ట్‌తో పోల్చితే దేశీయ మార్కెట్‌లో వెండి ధరలు 5 నుంచి 12 శాతం (దిగుమతి సుంకాలు, జీఎస్టీ కలుపుకొని) అధికంగా ఉన్నాయి. పండుగ సీజన్, పారిశ్రామిక అవసరాలు, మార్కెట్‌లో డిమాండ్‌కు తగ్గట్టుగా వెండి లభ్యత లేకపోవడం ఇందుకు కారణాలుగా మ్యూచు వల్ ఫండ్స్ ఇండస్ట్రీ పేర్కొంటున్నది. దేశ, విదేశీ మార్కెట్లలో ధరల వ్యత్యాసం వల్ల కొత్త ఇన్వెస్టర్లు అధికంగా చెల్లించాల్సి వస్తుందని, అలాంటప్పుడు మార్కెట్ స్థిరీకరిస్తే నష్టపోయే ప్రమాదం ఉందని అంటున్నది. నిజానికి చాలా సిల్వర్ ఈటీఎఫ్‌లు ప్రస్తుతం తమ నికర ఆస్తి విలువల సూచికను మించి 5-10 శాతం ప్రీమియంల వద్ద ట్రేడ్ అవుతున్నాయి. దేశీయ మార్కెట్‌లో డిమాండ్ ఎక్కువగా ఉండటం వల్లే ఇదంతా అని పరిశ్రమ విశ్లేషకులు చెప్తున్నారు.ప్రధాన కారణాలివి. భారతీయ మార్కెట్‌కు, అంతర్జాతీయ మార్కెట్ కు వెండి ధరల్లో వ్యత్యాసందేశీయంగా తగ్గిన లభ్యత, విదేశాల నుంచి పరిమితంగా జరుగు తున్న దిగుమతులు పండుగల వేళ నాణేలు, కడ్డీలు, ఆభరణాలకు భారీగా పెరిగిన డిమాం డ్‌సోలార్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, ఎలక్ట్రానిక్స్ తదితర ఇండస్ట్రీల నుంచి ఎగసిన ఆదరణగు ర్తుంచుకోండి. మ్యూచువల్ ఫండ్స్ తాజా నిర్ణయాలతో ప్రస్తుత ఇన్వెస్టర్లు ఎస్ఐపీలు, ఎస్‌టీపీలను, ఇతర నడిపించవచ్చు. స్కీం నిబంధనల ప్రకారం విత్‌డ్రాయల్స్ చేసుకోవచ్చు.సస్పెన్షన్ ఎత్తేసేదాకా కొత్త మదుపరులు ఈటీఎఫ్‌ల్లోకి . లంప్సం పెట్టుబడులకు వీలుండదు.

# ఒత్తిడిని ఓడిస్తూ సమిష్టిగా రాణిస్తూ



ఫార్మాట్ ఏదైనా సరే ఒకప్పుడు దక్షిణాఫ్రికా ఒత్తిడికి చిత్తయ్యేది. పురుషుల జట్టే కాదు మహిళల జట్టుదీ అదే పరిస్థితి. నిరుడు టీ20 ప్రపంచ కప్ ఫైనల్లో మర్క్‌రమ్ సేన భారత్ చేతిలో పరాజయం పాలవ్వగా.. న్యూజిలాం డ్‌ను నిలువరించలేక మహిళల టీమ్ కప్‌ను అందుకోలేకపోయింది. ఆ పరాభావాల నుంచి పాఠాలు నేర్చుకున్న సఫారీ టీమ్ ఆస్ట్రేలియాను అడ్డుకొని. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ విజేత గా అవతరించింది. బవుమా బృందం స్ఫూర్తితో ఇప్పుడు వరల్డ్ కప్‌లో చెలరేగుతోంది మహిళల జట్టు. ఇంగ్లండ్‌పై 69 ఆలౌట్ తర్వాత పుంజు కున్న లారా వొల్వార్డ్ సేన.. వరుసగా మూడు విజయాలతో సత్తా చాటింది. సమిష్టిగా రాణి స్తూ ప్రత్యర్థులకు చెక్ పెడుతున్న సఫారీ టీమ్ తొలి ఐసీసీ ట్రోఫీ కలను సాకారం చేసుకునే దిశగా బలమైన అడుగులు వేస్తోంది.పదమూడో సీజన్ వరల్డ్ కప్‌ను ఓటమితో మొదలెట్టిన దక్షిణాఫ్రికాకోలుకోవడం కష్టమనుకున్నారంతా. 'ఇంగ్లండ్ స్పిన్నర్ల ధాటికి .. 69కే ఆలౌటై భారీ ఓటమి మూటగట్టుకున్న ఆ జట్టు ఫేవరెట్టా?' అని ప్రశ్నించారు కొందరు. కానీ.. ఐసీసీ ట్రోఫీ కలను సాకారం చేసుకోవాలనే సంకల్పంతో ఉన్న దక్షిణాఫ్రికా అనూహ్యంగా పుంజుకొని ఔరా అనిపిస్తోంది. '69 ఆలౌట్ కంటే మా జట్టు ఎంతో మెరుగైనది. ఈ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకు సాగుతాం' అని కెప్టెన్ లారా వొల్వార్డ్ అన్న మాటల్ని నిజం చేసీజన్ వరల్డ్ కప్‌ను ఓటమితో మొదలెట్టిన స్తూ జైత్రయాత్ర కొనసాగిస్తోంది సఫారీ సైన్యం. వరుసగా బలమైన జట్లు న్యూజిలాండ్, భారత్‌కు షాకిస్తూ హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసింది. సఫారీల సంచలన ప్రదర్శనకు సమిష్టి తత్త్వమే కారణం.అవును.. మిగతా జట్లలా ఏ ఒక్కరిద్దరి మీదనో ఆ జట్టు ఆధారప డడం లేదు. టాపార్డర్‌లో కెప్టెన్ లారా వొల్వార్డ్, తంజిమ్ బ్రిట్స్, సునే లస్.. వీరు విఫలమైతే.. మిడిల్‌లో మరినే కాప్, క్లో ట్రయాన్ దంచేస్తు న్నారు. వీళ్లందరూ ఔటైనా .. లోయర్ ఆర్డర్లో నడినే డీక్లెర్క్‌సుడిగాలి ఇన్నింగ్స్‌లతో అద్భుత విజయాలను కట్టబెడుతోంది. కివీస్‌పై 232 పరుగుల ఛేదనలో తంజిమ్ బ్రిట్స్ మెరుపు శతకంతో జట్టును గెలిపించింది. కానీ, టీమిం డియా, బంగ్లాదేశ్‌పై ఆ జట్టు విజయాలను సఫారీల బ్యాటింగ్ డెప్త్ అర్థమవుతోంది.

# ఈ ఫండ్ అద్భుతాలు చేసింది 1 లక్ష రూపాయలను 4 కోట్లుగా మార్చింది




భారతదేశంలోని మ్యూచువల్ ఫండ్లలో ఒకటైన నిప్పాన్ ఇండియా గ్రోత్ మిడ్ క్యాప్ ఫండ్ ఈ సంవత్సరం 30 సంవత్సరాలు పూర్తి చేసుకు ంటోంది. 1995లో ప్రారంభించిన నిప్పాన్ ఇండియా గ్రోత్ మిడ్ క్యాప్ ఫండ్. మ్యూచువల్ ఫండ్ నిపుణులు పెట్టుబడిదారులకు ఇచ్చిన సలహా ను ధృవీకరిస్తుంది. ఆల్ఫా రాబడిని సాధించడానికి మీరు దీర్ఘకాలికంగా పెట్టుబడి పెట్టాలి.నిప్పాన్ ఇండియా గ్రోత్ మిడ్ క్యాప్ ఫండ్ దాని 3 దశాబ్దాల ప్రయాణంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన నిధులలో ఒకటి. ప్రారంభం నుండి 22.2% కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటు ను ఉత్పత్తి చేస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుంటే మీరు ఫండ్ ప్రారంభంలోనే రూ. 1 లక్ష ఒకేసారి పెట్టుబడి పెట్టి ఉంటే మీ పెట్టుబడి నేడు రూ. 4 కోట్లకుపైగా ఉండేది. చౌకైన రీఛార్జ్‌తో ఏడాది పాటు వ్యాలిడిటీ.. అక్టోబర్ 15 వరకే.ఈ విధంగా మీరు గొప్ప రాబడిని పొందారుఎడెల్వీస్ , కోటక్ మ్యూచువల్ ఫండ్, ఇన్వెస్కో మ్యూచువల్ ఫండ్ వంటి మిడ్-క్యాప్ ఫండ్లు కూడా గత పదేళ్లలో 17%, 19% మధ్య ఆకట్టుకునే రాబడిని అందించాయి . నిప్పాన్ ఇండియా గ్రోత్ మిడ్ క్యాప్ ఫండ్ పరిశ్రమలోని పురాతన ఫండ్స్‌లలో ఒకటి. అలాగే సగటు కంటే ఎక్కువ వృద్ధిని అందించే, కాలక్రమేణా మంచి రాబడిని అందించే సామర్థ్యాన్ని కలిగి ఉన్న కంపెనీలలో పెట్టుబడి పెట్టడంపై దృష్టి పెడుతుంది. ఈ ఫండ్ విజయానికి దాని బలమైన పెట్టుబడి పద్ధతి, కఠినమైన రిస్క్ నిర్వహణ ప్రక్రియలు కారణమని చెప్పవచ్చు .ఈక్విటీ రంగంలో గ్రోత్ - స్టైల్ మిడ్‌క్యాప్ ఫండ్‌లు దీర్ఘకాలిక పెట్టుబడులకు అనువైనవి. అలాగే అవి మూలధన పెరుగుదలకు ప్రాధాన్యతనిస్తాయి. అందుకే పెట్టుబడిదారులు కాలక్రమేణా తమ పెట్టుబడుల విలువలో స్థిరమైన పెరుగుదలను చూస్తారు. ఇంకా మిడ్‌క్యాప్ ఫండ్‌లు వివిధ రకాల స్టాక్‌లలో పెట్టుబడి పెట్టడం ద్వారా వైవిధ్యతను అందిస్తాయి. రిస్క్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. నిప్పాన్ ఇండియా గ్రోత్ మిడ్‌క్యాప్ ఫండ్ ఆర్థిక రంగానికి అత్యధికంగా ఎక్స్‌పోజర్‌ను కలిగి ఉంది. దాని కార్పస్‌లో దాదాపు పావు వంతు వాటాను కలిగి ఉంది. దాదాపు 17.47% వినియోగదారుల విచక్షణ రంగంలో, 17.03% పారిశ్రామిక రంగంలో పెట్టుబడి పెట్టారు. ఈ ఫండ్ ఆరోగ్య సంరక్షణ, సాంకేతికత, శక్తి, సామగ్రి వంటి రంగాలలో కూడా వైవిధ్యతను కలిగి ఉంది.

# బీసీసీఐ నిర్ణయంపై మహ్మద్ షమీ ఘాటు వ్యాఖ్యలు



ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌కు తనను ఎంపిక చేయకపోవడంపై టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్టోబర్ 19 నుంచి ప్రారంభమయ్యే భారత్-ఆస్ట్రేలియా వన్డే సిరీస్ జట్టులో షమీకి చోటు దక్కని విషయం తెలిసిందే. షమీని జట్టులోకి తీసుకోకపోవడంపై మొదట పెద్దగా చర్చలు లేకపోయిన తాజాగా ఆయన స్పందించడంపై దుమారం చెలరేగింది.ఈ సందర్భంగా షమీ మాట్లాడుతూ.. తన చేతుల్లో సెలక్షన్ ఉండదని పేర్కొన్నారు. తనకు ఫిట్నెస్ సమస్య ఉంటే తాను బెంగాల్ కోసం రంజీ ట్రోఫీ ఆడలేని పరిస్థితి ఉంటుందని తెలిపారు. నాలుగు రోజుల మ్యాచ్ ఆడగలిగితే, 50 ఓవర్ల క్రికెట్ కూడా ఆడగలను అని తేల్చి చెప్పారు. ఫిట్‌నెస్ గురించి సెలెక్షన్ కమిటీకి సమాచారం అందించడం తన పని కాదన్నారు. ఎన్‌సీఏకు వెళ్లి సిద్ధమవడం.. మ్యాచ్‌లాడటమే తన పని అని షమి స్పష్టం చేశారు. తనని ఎంపిక చేయకపోతే బెంగాల్ కోసం ఆడతాను, దానిపై ఎలాంటి అభ్యంతరం లేదని షమీ వివరించారు. దేశం కోసం ఉత్తమ ఆటగాళ్లను ఎంపిక చేయాలి. గెలుపు దేశానికే చెందాలి అని ఆయన వ్యాఖ్యనించారు.షమీ చివరిసారి మార్చ్ 2025లో చాంపియన్స్ ట్రోఫీలో భారత్ తరపున ఆడారు. ఆ సిరీస్‌లో వరుణ్ చక్రవర్తితో కలిసి టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. అయినప్పటికీ ఆ తర్వాత ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్, ఆసియా కప్, ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌లలో షమీకు అవకాశం ఇవ్వలేదు. అయితే తాజాగా.. షమీ చేసిన వ్యాఖ్యలు స్పష్టంగా బీసీసీఐ నిర్ణయంపై అసహనాన్ని వ్యక్తం చేస్తున్నాయి

# రెండోరోజూ నష్టాల్లోనే భారీగా పడిపోయిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజూ నష్టపోయాయి. మెటల్, వాహన, ఫార్మా రంగ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతో మంగళవారం కూడా సూచీలు పతనం చెందాయి. వీటికితోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతి కూల సంకేతాలును నష్టాలను మరింత పెంచా యి. ఇంట్రాడేలో 500 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 297 పాయింట్లు కోల్పోయి 82,029.98 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 81.85 పాయింట్లు నష్టపోయి 25,145. 50 వద్ద స్థిరపడింది.గ్లోబల్ మార్కెట్లు నష్టపోవడం, వాణిజ్యానికి సంబంధించిన ఆందోళనలు నెలకొనడంతో మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపారు. వీటికితోడు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా తమ పెట్టుబడులను వెనక్కితీసుకోవడం కూడా నష్టాలకు ఆజ్యంపోశాయని దలాల్ స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. సూచీల్లో బజాజ్ ఫైనాన్స్ 1.8 శాతం తగ్గి టాప్ లూజర్‌గా నిలి చింది. దీంతోపాటు టాటా మోటర్స్, టీసీఎస్, టాటా స్టీల్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఎన్‌టీపీసీ, ట్రెంట్, ఏషియన్ పెయింట్స్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు పతనం చెందాయి. కానీ, టెక్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, హిందుస్థాన్ యూనిలీవర్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ముగిశాయిదుమ్మురేపిన ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ఎల్‌జీ ఎలక్ట్రా నిక్స్ ఇండియా లిస్టింగ్ రోజే దుమ్మురేపింది. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన ట్రేడింగ్ ట్రెండ్, విదేశీ సంస్థాగత పెట్టుబడుల ఉపసంహరణ కారణంగా దేశీయ స్టాక్ సూచీ లు వరుసగా రెండో రోజూ నష్టపోయాయి. మెటల్, ఆటో, ఫార్మా షేర్లలో అమ్మకాల ఒత్తిడితో సెన్సెక్స్ మంగళవారం 297.07 పాయింట్లు కోల్పోయి 82,029.98 వద్దకు జారుకుంది. ఒక దశలో సూచీ 545 పాయింట్లు పతనమై 82,000 దిగువకు పడిపోయినప్పటికీ, ఆఖర్లో మళ్లీ కాస్త కోలుకుంది. నిఫ్టీ 81.85 పాయింట్ల నష్టంతో 25,145.50 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 23 నష్టపోయాయి.
ఆల్‌టైం కనిష్ఠా‘నికి రూపాయి: భారత కరెన్సీ సరికొత్త జీవిత కాల కనిష్ఠా‘నికి పతనమైంది. ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 13 పైసలు క్షీణించి మళ్లీ రూ.88.81 వద్ద ముగిసింది. డాలర్ బలపడటంతో పాటు ఈక్విటీ మార్కెట్లో నష్టాలు ఇందుకు కారణం. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన ట్రేడింగ్ ట్రెండ్, విదేశీ సంస్థాగత పెట్టుబడుల ఉపసంహరణ కారణంగా దేశీయ స్టాక్ సూచీ లు వరుసగా రెండో రోజూ నష్టపోయాయి. మెటల్, ఆటో, ఫార్మా షేర్లలో అమ్మకాల ఒత్తిడితో సెన్సెక్స్ మంగళవారం 297.07 పాయింట్లు కోల్పోయి 82,029.98 వద్దకు జారుకుంది. ఒక దశలో సూచీ 545 పాయింట్లు పతనమై 82,000 దిగువకు పడిపోయినప్పటికీ, ఆఖర్లో మళ్లీ కాస్త కోలుకుంది. నిఫ్టీ 81.85 పాయింట్ల నష్టంతో 25,145.50 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 23 నష్టపోయాయి.
ఆల్‌టైం కనిష్ఠా‘నికి రూపాయి: భారత కరెన్సీ సరికొత్త జీవిత కాల కనిష్ఠా‘నికి పతనమైంది. ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 13 పైసలు క్షీణించి మళ్లీ రూ.88.81 వద్ద ముగిసింది. డాలర్ బలపడటంతో పాటు ఈక్విటీ మార్కెట్లో నష్టాలు ఇందుకు కారణం. స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయినప్పటికీ ఎల్‌జీ తన లిస్టింగ్ రోజు షేరు ధర 50 శాతం వరకు లాభపడింది. ఇష్యూ ధర రూ. 1,140తో పోలిస్తే 48 శాతం ఎగబాకింది. ఇంట్రాడేలో 50.43 శాతం ఎగబాకి రూ.1,715కి చేరుకున్న షేరు ధర చివరకు 48 శాతం అధికమై రూ.1,689.40 వద్ద స్థిరపడింది. అటు ఎన్ఎస్ఈలోనూ 48.23 శాతం బలపడి రూ.1,689.90 వద్ద స్థిరపడింది. దీంతో కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.1,14,671.81

# హెచ్‌సీఏపై ఫిర్యాదుల వెల్లువ





నిత్యం ఏదొక వివాదానికి కేంద్రంగా ఉండే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఈసారి క్రికెటర్ల ఎంపికలో జరుగుతున్న అవకతవకలతో బజారున పడింది. మంగళవారం కె.అనంతారెడ్డి, రామారావు ఉప్పల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పది రోజుల కిందట రాచకొండ కమిషనరేట్‌లో రాష్ట్ర గనుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ఎ.అనిల్‌కుమార్ చేసిన ఫిర్యాదు కూడా తాజాగా వెలుగులోకి వచ్చింది.ఇటీవల హెచ్‌సీఏ ప్రకటించిన అండర్-19 వినూ మన్కడ్ ట్రోఫీకి ఆడే జట్టులో.. నిర్దిష్ట వయసు మించిన వారు, స్థానికేతరులు, తప్పుడు జనన ధ్రువీకరణ పత్రాలు, నకిలీ స్థానికత గల పత్రాలు సమర్పించి, అడ్డదారిలో హెచ్‌సీఏ లీగ్స్ ఆడుతున్నారని వీరు ఆరోపించారు. హెచ్‌సీఏ సెలెక్టర్లలో కొందరు తమ సొంత అకాడమీల్లోని క్రికెటర్లను ఎంపిక చేస్తూ ఇతరులకు అన్యాయం చేస్తున్నారని విమర్శలు చెలరేగుతున్నాయి. ఇంత తతంగం జరుగుతున్నా హెచ్‌సీఏ ఉపాధ్యక్షుడు దల్జీత్ సింగ్, జాయింట్ సెక్రటరీ బసవరాజు చోద్యం చూస్తుండడంపై హెచ్‌సీఏ సభ్యులు కూడా మండిపడుతున్నారు.తప్పుడు ధ్రువపత్రాలతో.ద్వంద, నకిలీ జనన ధ్రువీకరణ పత్రాలతో కొందరు క్రికెటర్లు అడ్డదారిలో హెచ్‌సీఏ లీగ్‌ల్లో ఆడుతూ రాష్ట్ర జట్లలో స్థానం సంపాదిస్తున్నారని ఇద్దరు క్రికెటర్ల తల్లిదండ్రులు రాచకొండ పోలీసులను ఆశ్రయించారు. గత ఏడాది కూడా కొందరు క్రికెటర్లపై ఇలాంటి ఫిర్యాదులే రావడంతో ఆరుగురిపై హెచ్‌సీఏ నిషేధం విధించింది.

# వాల్తేరు వీరయ్యా' సక్సెస్ తర్వాత జత కట్టిన చిరంజీవి- బాబీ



బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన 'వాల్తేరు వీరయ్య' తర్వాత, మెగాస్టార్ చిరంజీవి , ప్రముఖ దర్శకుడు బాబీ కలయికలో రాబోతున్న కొత్త సినిమా పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను నవంబర్ 5వ తేదీని పూజ కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించనున్నారన్న సమాచారం చిత్రం వర్గాల నుండి వెల్లడైంది.పూర్తిస్థాయి యాక్షన్ ఎంటర్‌టైనర్గా తెరకెక్కనున్న ఈ సినిమాలో చిరంజీవి సరసన హీరోయిన్‌గా యంగ్ బ్యూటీ మాళవిక మోహనన్‌ని ఎంపిక చేశారు. ఇప్పటికే ప్రభాస్ సరసన నటించి, 'తంగలాన్'లో విక్రమ్, మలయాళంలో మోహన్‌లాల్ వంటి సీనియర్ స్టార్లతో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చిన మాళవిక, ఇప్పుడు మెగాస్టార్‌తో జతకట్టే అవకాశం దక్కించుకుంది.ప్రముఖ కన్నడ నిర్మాణ సంస్థ ప్రొడక్షన్స్ నిర్మించనున్న ఈ చిత్రానికి 'మిరాయ్' చిత్ర దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించనుండడం విశేషం. చిరంజీవి పుట్టినరోజున అధికారికంగా ప్రకటించిన ఈ ప్రాజెక్ట్‌పై మెగా అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మలయాళ బ్యూటీ మాళవిక ఇటీవల వరుసగా తెలుగు ప్రాజెక్ట్స్‌లో చోటు దక్కించుకుంటుండడం చూస్తుంటే రానున్న రోజులలో ఈ భామ టాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేయడం ఖాయంగా కనిపిస్తుంది. మరోవైపు బాబీ చిరు చిత్రంలో రాశీ ఖన్నా కూడా నటించనుందని సమాచారం. ఇక ఇదిలా ఉంటే ప్రస్తుతం చిరంజీవి వరుస సినిమాలతో ఫుల్ జోష్ మీద ఉన్నారు. యంగ్ డైరెక్టర్ వసిష్ఠతో 'విశ్వంభర' చిత్రాన్ని పూర్తి చేశారు. మరోవైపు సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడితో చేస్తున్న సినిమా చివరి దశ చిత్రీకరణలో ఉంది. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తికాకముందే బాబీతో మరో సినిమాను మొదలుపెడుతున్న ఆయన స్పీడ్‌కు అద్దం పడుతోంది.కాగా, చిరంజీవి- అనీల్ రావిపూడి దర్శకత్వంలో మన శంకర వరప్రసాద్ గారు అనే చిత్రం రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో నయనతార కథానాయికగా నటిస్తుంది. రీసెంట్‌గా మీసాల పిల్ల అనే సాంగ్ మూవీ నుండి విడుదల కాగా, దీనికి మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ప్రస్తుతం ఈ సాంగ్ యూట్యూబ్‌ని షేక్ చేస్తుంది. సినిమా వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుందని తెలుస్తోంది.




## పవన్ కళ్యాణ్ కొత్త ప్రాజెక్ట్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారా

రాజకీయాల్లోకి వెళ్లి ఏపీలో డిప్యూటీ సీఎం బాధ్యతలు స్వీకరించిన తర్వాత పవన్ కళ్యాణ్ ఇక సినిమాలు చేయరేమో అని అభిమానులు ఊహాగానాలు చేశారు. కానీ, ఆయన కమిట్ అయిన సినిమాలని పూర్తి చేసి ఫ్యాన్స్‌కి మంచి వినోదం పంచుతున్నారు. ఇప్పటికే హరిహర వీరమల్లు, ఓజీ చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చి ప్రేక్షకులని ఎంతగానో అలరించాయి. వీరమల్లు సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితం ఇవ్వనప్పటికీ , ఓజీ సినిమా బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఫ్యాన్స్ కు పండుగ వాతావరణం తీసుకొచ్చింది. ఈ చిత్రం పవన్ అభిమానుల ఆనందాన్ని రెట్టింపు చేసింది.ఇక పవన్ కళ్యాణ్ ప్రస్తుతం హరీష్ శంకర్ దర్శకత్వంలో ఉస్తాద్ భగత్ సింగ్ అనే చిత్రం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ షూటింగ్ పవన్ ఇప్పటికే పూర్తి చేశారు. వచ్చే ఏడాది చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే గత కొన్ని రోజులుగా పవన్ కళ్యాణ్ వరుసగా కొత్త సినిమాలను చేయనున్నారనే వార్తలు వినిపిస్తున్నా, తాజా సమాచారం ప్రకారం పవన్ ఇప్పటివరకు ఏ కొత్త ప్రాజెక్ట్‌కి గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. పవన్ తర్వాతి సినిమాల విషయంలో పూర్తి స్పష్టత రాకముందే కొత్త సినిమా ప్రారంభం కానుందనే వార్తలు రావడం వల్ల అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తన 30 ఏళ్ల సినీ ప్రయాణంలో అనేక హిట్లు, కొన్ని భారీ పరాజయాలను ఎదుర్కొన్నారు. అయినప్పటికీ, హిట్-ఫ్లాప్ కంటే మించిన స్థాయిలో ఆయన అశేషమైన అభిమానగనాన్ని సంపాదించుకున్నారు. డిజాస్టర్ టాక్ ఉన్న సినిమాలతో కూడా భారీ ఓపెనింగ్స్ సాధించగల స్థామినా పవన్ కళ్యాణ్ సొంతం. పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో రూపొందిన గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా 'ఓజీ' రిలీజ్ అయ్యి ఫ్యాన్స్‌ను ఎంతగానో అలరించింది. డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌లో నిర్మితమైన ఈ చిత్రం సెప్టెంబర్ 25న పాన్ ఇండియా స్థాయిలో విడుదలైంది. ప్రీమియర్స్‌తో కలిపి ఫస్ట్ డే రూ.154 కోట్ల వసూళ్లను సాధించగా, మూడు రోజుల్లో రూ.200 కోట్ల క్లబ్‌లో చేరినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.నిర్మాతలు లాభాల్లో ఉన్నట్టు సమాచారం.

# తెలుగులో చేసింది ఒక్క సినిమానే గూగుల్ మొత్తం వెతికేస్తున్న కుర్రాళ్లు

ప్రస్తుతం గూగుల్ సెర్చ్ లో ఆమె పేరు మొదటి స్థానంలో నిలిచిందట. ఒక్క సినిమాతోనే ప్రపంచవ్యాప్తంగా సంచలనంగా మారిన ఈ హీరోయిన్.. ఇప్పుడు మాత్రం వరుస సినిమాలతో బిజీగా ఉంటుంది. పాన్ ఇండియా లెవల్లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకున్న ఈ అమ్మడు గురించి ఇప్పుడు గూగుల్ లో తెగ వెతుకున్నారట కుర్రాళ్లు. ఇంతకీ ఈ బ్యూటీ ఎవరో తెలుసా. ?ప్రతి సంవత్సరం సినీరంగంలో చాలా మంది స్టార్‌డమ్‌ను సాధించడానికి కష్టపడుతున్నారు. కానీ ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ మాత్రం కొన్ని నిమిషాలు కనిపించి.. ఒక్కసారిగా సెన్సేషన్ అయ్యింది. గతేడాది గూగుల్‌లో అత్యధికంగా సెర్చ్ చేసిన హీరోయిన్ ఆమె. ఇంతకీ ఆమె ఎవరో మీకు తెలుసా. ? ప్రతి సంవత్సరం సినీరంగంలో చాలా మంది స్టార్‌డమ్‌ను సాధించడానికి కష్టపడు తున్నారు. కానీ ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ మాత్రం కొన్ని నిమిషాలు కనిపించి.. ఒక్కసారిగా సెన్సేషన్ అయ్యింది. గతేడాది గూగుల్‌లో అత్యధికంగా సెర్చ్ చేసిన హీరోయిన్ ఆమె. ఇంతకీ ఆమె ఎవరో మీకు తెలుసా. ?ఆ హీరోయిన్ మరెవరో కాదు.. యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రీ. 2017లో 'మామ్' చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 'లైలా మజ్ను', 'బుల్బుల్' వంటి చిత్రాలలో నటించడం ద్వారా ఆమె అందరి దృష్టిని ఆకర్షించింది. గతేడాది సందీప్ రెడ్డి తెరకెక్కించిన యానిమల్ సినిమాతో ఒక్కసారిగా పాపులర్ అయ్యింది. ఆ హీరోయిన్ మరెవరో కాదు.. యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రీ. 2017లో 'మామ్' చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 'లైలా మజ్ను', 'బుల్బుల్' వంటి చిత్రాలలో నటించడం ద్వారా ఆమె అందరి దృష్టిని ఆకర్షించింది. గతేడాది సందీప్ రెడ్డి తెరకెక్కించిన యానిమల్ సినిమాతో ఒక్కసారిగా పాపులర్ అయ్యింది. నటి త్రిప్తి తిమ్రి ఈ చిత్రంలో ఒక చిన్న పాత్ర పోషించింది. ఆమె కథానాయిక కూడా కాదు, కొన్ని సన్నివేశాల్లో మాత్రమే కనిపించింది. కానీ ఆ సినిమాతో ఆమె స్టార్ డమ్ సంపాదించుకుంది. 'యానిమల్' సినిమా తర్వాత నటి త్రిప్తి తిమ్రి చాలా సినిమాల్లో నటించింది. కానీ ఈ సినిమా ఆమె జీవితాన్ని మలుపు తిప్పింది. నటి త్రిప్తి తిమ్రి ఈ చిత్రంలో ఒక చిన్న పాత్ర పోషించింది. ఆమె కథానాయిక కూడా కాదు, కొన్ని సన్నివేశాల్లో మాత్రమే కనిపించింది. కానీ ఆ సినిమాతో ఆమె స్టార్ డమ్ సంపాదించుకుంది. 'యానిమల్' సినిమా తర్వాత నటి త్రిప్తి తిమ్రి చాలా సినిమాల్లో నటించింది. కానీ ఈ సినిమా ఆమె జీవితాన్ని మలుపు తిప్పింది.'బ్యాడ్ న్యూస్', 'భూల్ భులయ్య 3' వంటి సినిమాలు హిట్టయ్యాయి. 'బ్యాడ్ న్యూస్' సినిమా బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.120 కోట్లు వసూలు చేసింది. నటి త్రిప్తి తిమ్రి సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. . ఆమె తరచుగా తన ఫోటోలను ఇంటర్నెట్‌లో షేర్ చేస్తుంది.'బ్యాడ్ న్యూస్', 'భూల్ భులయ్య 3' వంటి సినిమాలు హిట్టయ్యాయి. 'బ్యాడ్ న్యూస్' సినిమా బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.120 కోట్లు వసూలు చేసింది. నటి త్రిప్తి తిమ్రి సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. . ఆమె తరచుగా తన ఫోటోలను ఇంటర్నెట్‌లో షేర్ చేస్తుంది. అయితే గతేడాది కుర్రాళ్లు ఈ బ్యూటీ గురించి గూగుల్ లో తెగ సెర్చ్ చేశారట. ప్రస్తుతం ఈ అమ్మడు సందీప్ రెడ్డి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న స్పిరిట్ మూవీలో నటిస్తుంది. అలాగే హిందీలో మరిన్ని ఆఫర్స్ అందుకున్నట్లు టాక్. ఓవైపు నెట్టింట గ్లామర్ ఫోటోషూట్లతో రచ్చ చేస్తుంది. అయితే గతేడాది కుర్రాళ్లు ఈ బ్యూటీ గురించి గూగుల్ లో తెగ సెర్చ్ చేశారట. ప్రస్తుతం ఈ అమ్మడు సందీప్ రెడ్డి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న స్పిరిట్ మూవీలో నటిస్తుంది. అలాగే హిందీలో మరిన్ని ఆఫర్స్ అందుకున్నట్లు టాక్. ఓవైపు నెట్టింట గ్లామర్ ఫోటోషూట్లతో రచ్చ చేస్తుంది.



# ఉమనైజర్ కాంట్రవర్సీ ఏదిపడితే అది మాట్లాడడం సరికాదు అన్న సిద్దు



ఈ మధ్య కాలంలో ప్రెస్ మీట్స్ పెద్ద కాంట్రవర్సీలకు వేదికలుగా మారుతున్నాయి. అడగకూడని ప్రశ్నలు అడిగి జర్నలిస్టులు.. అనకూడని మాటలు అని నటీనటులు విమర్శల పాలు అవుతున్నారు. తాజాగా సిద్దు జొన్నలగడ్డ ను ఒక మహిళా జర్నలిస్ట్ అడగకూడని ప్రశ్న అడిగింది. తెలుసు కదా ట్రైలర్ లాంచ్ వేడుకలో రియల్ లైఫ్ లో మీరు ఉమనైజరా.. ? అనే ప్రశ్న అడిగింది. ఆ సమయంలో సిద్దు ఏమి స్పందించలేదు. సినిమా గురించి అడగండి. పర్సనల్ ఇంటర్వ్యూ కాదు కదా అని వదిలేశాడు.ఉమనైజర్ ప్రశ్న మాత్రం సోషల్ మీడియాలో పెద్ద వివాదాన్ని సృష్టించింది. ఎలాంటి సినిమాలు తీస్తే బయట కూడా అలాగే ఉంటారా.. ? ఏంటా ప్రశ్న అని నెటిజన్స్ మండిపడ్డారు. తాజాగా ఈ వివాదంపై సిద్దు కూడా స్పందించాడు. చేతిలో మైక్ ఉందికదా అని ఏది పడితే అది అడగడం సరికాదని వాపోయాడు. ఆ సమయంలో తనకు ఏం సమాధానం చెప్పాలో తెలియలేదు అని, అలాంటి ప్రశ్నలు అడగాలా వద్ద అనేది ఎవరికి వారు తెలుసుకోవాలని చెప్పాడు. సినిమాలో హీరో అండర్ కవర్ పోలీస్ గా నటిస్తే.. బయట కూడా గన్ పట్టుకొని ఎన్ కౌంటర్ చేస్తాడా.. ? అని ప్రశ్నించాడు.' ఆమె అన్న పదం నాకు వినిపించింది. కానీ.. లైట్ తీసుకున్నా. అది తప్పు అనే విషయం వాళ్లు రియలైజ్ అవ్వాలి. ఆవిడ సరిగ్గా ఈవెంట్ కి 10 నిమిషాల ముందు ఇంటర్వ్యూ కోసం రిక్వెస్ట్ చేసింది. కట్ చేస్తే మైక్ పట్టుకుని అలా మాట్లాడింది' అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ సిద్దు వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి. అక్టోబర్ 17 న తెలుసు కదా సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. నీరజ కోన వహించిన ఈ సినిమాలో సిద్దు సరసన రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి నటించారు. మరి ఈ సినిమాతో సిద్దు హిట్ అందుకుంటాడో లేదో చూడాలి.

# ఇలా తయారేంటి అందరూ సైకోల్లా ఉన్నారు



బిగ్ బాస్ సీజన్ 9లో రచ్చ రచ్చ జరుగుతుంది. కొత్త కంటెస్టెంట్స్ వచ్చి పాత కంటెస్టెంట్స్ కు చుక్కలు చూస్తున్నారు.. నామినేషన్స్ లో రచ్చ రచ్చ చేస్తున్నారు వైల్డ్ కార్డులు ఎంట్రీలు.. హౌస్ లోకి ఎంట్రీ ఇచ్చిన మాధురి భరణి పై రెచ్చిపోయింది. నిన్నటి ఎపిసోడ్ లో నామినేషన్స్ ప్రక్రియ మళ్లీ మొదలైంది. బిగ్ బాస్ హౌస్‌లోకి బాల్ వదిలాడు.. దాని కోసం కొత్తగా వచ్చిన వారు పోటీపడ్డారు. కిందపడి మీదపడి ఫైనల్ గా దువ్వాడ మాధురి చేతికి బాల్ వచ్చింది. ఆ బంతిని రీతూ కి ఇచ్చింది మాధురి.. దాంతో రీతూ భరణిని నామినేట్ చేసింది. మీరు నాకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు.. నాకు మీరు సపోర్ట్ చేయలేదు అంటూ భరణిని నామినేట్ చేసింది రీతూ.కెప్టెన్సీ టాస్క్ లో మీరు హెల్ప్ చేస్తానని మాట ఇచ్చి కూడా చేయలేదు.. మీ వల్లే నా కెప్టెన్సీ పోయింది.. మాట ఇస్తే నిలబెట్టుకోవాలి..అంటూ భరణిపై రెచ్చిపోయింది రీతూ.. దానికి భరణి సమాధానమిస్తూ.. నేను నీ ఒక్కదానికే మాట ఇవ్వలేదు.. ఇంకొంతమందికి కూడా మాట ఇచ్చా.. అలాగే రాముకి కూడా నేను మాట ఇచ్చా.. నువ్వు రాము ఉన్నప్పుడు నేను రాముకే హెల్ప్ చేస్తా అని చెప్పాడు భరణి.ఆతర్వాత రెండో నామినేషన్ దివ్యకు వేసింది రీతూ. టిఫిన్ టైమ్‌కి దొరకలేదు అంటూ దివ్యను నామినేట్ చేసింది. నాకు చాలా ఇబ్బంది అయింది నీరసం వచ్చి కళ్లు తిరిగాయ్.. నువ్వు రేషన్ మానిటర్ కాబట్టి నీ వల్లే నాకు టిఫిన్ లేట్ అయిందని.. రీతూ సిల్లీ పాయింట్ చెప్పింది. దోస కోసం నన్ను నువ్వు నామినేట్ చేస్తున్నావా అని దివ్య అడిగింది. అది నాకు పెద్ద విషయం అంటూ రీతూ సమాధానం చెప్పింది. ఆ రెండు నామినేషన్స్ లో మాధురి ఒకరిని సేవ్ చేసి మరొకరిని నామినేట్ చేయాలి చేయాల్సి ఉంటుంది. దాంతో మాధురి.. నేను భరణిని సేవ్ చేస్తున్నాను దివ్యని నామినేట్ చేయాలనుకుంటున్నాను.. అంటూ చెప్పుకొచ్చింది. మేము కొత్తగా వచ్చాము.. మీరు మాకు కోఆపరేట్ చేయాలి.. మా మీద అరవకూడదు.. అని మాధురి చెప్పింది. అలాగే మీరు ఎంతసేపు భరణిగారితో తప్ప ఎవరితోనూ ఇంట్రాక్ట్ అవ్వలేదు.. అని మాధురి అనగానే..నాకు మీతో అవ్వాలని కూడా లేదు.. దివ్య చెప్పేసింది. సరే మీ ఇష్టం నేను చెప్తున్నాను మీ ఆన్సర్ నేను అడగలేదు కదా..ఇదిగో ఈ ఆటిట్యూడ్ కారణంగానే నామినేట్ చేస్తున్నాను.. అంటూ మాధురి వెళ్లి కూర్చుంది. ఆతర్వాత గ్యాప్ లో దివ్య-రాము-భరణి మాట్లాడుకున్నారు. ఇలా తయారేంటి అందరూ.. సైకోలు ఉంటారు చూడు.. చెప్తా.. నేను కొడితే దెబ్బ అదోలా ఉంటుందని జనాలకి తెలిసే టైమ్ వచ్చింది రాము..కొడతాను చూడరా ఇక్కడి నుంచి ఒక్కొక్కడినీ.. నువ్వు ఏం మాట్లాడకు సినిమా చూస్తూ ఉండు.. పిక్చర్ చూస్తూ ఉండు అంతే.. అంటూ భరణి రగిలిపోయాడు .

# మిల్కీబ్యూటీ రేంజ్ మాములుగా లేదుగా



మిల్కీ బ్యూటీ తమన్నా గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తెలుగు, హిందీ, తమిళం భాషలలో స్టార్ హీరోలతో నటించి మెప్పించింది. తక్కువ సమయంలోనే గ్లామర్ బ్యూటీగా ఇమేజ్ క్రియేట్ చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు ఓటీటీల్లో వరుస ఆఫర్స్ అందుకుంటుంది. అలాగే స్పెషల్ పాటలతో రచ్చ చేస్తుంది ఈ వయ్యారి. గతేడాది వరుసగా సికందర్ కా ముఖద్దర్, ఆఖ్రీ సచ్, అరణ్మనై 4 వంటి విజయవంతమైన ప్రాజెక్టులతో సక్సెస్ అందుకుంది. అలాగే ఆజ్ కీ రాత్ అంటూ స్పెషల్ గ్లామర్ పాటలతో రచ్చ చేసింది. అలాగే సల్మాన్ ఖాన్‌తో కలిసి దబాంగ్ టూర్‌లో ఆమె అద్భుతమైన ఉనికిని జతచేసింది. ప్రస్తుతం ఈ బ్యూటీకి సినిమా అవకాశాలు లేకపోయినప్ప టికీ మంచి స్పెషల్ సాంగ్ ఆఫర్స్ మాత్రం వస్తు న్నాయి. ఈ క్రమంలోనే తాజాగా తమన్నా ఆస్తులు, సంపాదన గురించి ఫిల్మ్ వర్గాల్లో టాక్ నడుస్తుంది. ఇంతకీ ఈ బ్యూటీ ఆస్తులు ఎంత ఉన్నాయో తెలుసుకుందామా. అమ్మాయిల క్రేజీ హీరో.. రియల్ లైఫ్?లో సూపర్ స్టార్.. విమానం నడిపే ఏకైక హీరో అతడు..నివేదికల ప్రకారం తమన్నా ఆస్తుల విలువ 2023లో రూ.111 కోట్లు ఉండగా.. 2024లో రూ.120 కోట్లకు చేరుకుంది. కేవలం ఒక సంవత్సరంలోనే దాదాపు రూ.10 కోట్లు పెరిగింది. ఈ బ్యూటీకి ముంబైలోని వెర్సోవాలో ఒక ఖరీదైన ఇంటిని కలిగి ఉన్నట్లు టాక్. ప్రాప్‌స్టాక్ డేటా ప్రకారం అంధేరి వెస్ట్‌లోని లోఖండ్‌వాలాలో రూ. 7.8తమన్నా కార్ కలెక్షన్.. తమన్నా దగ్గర 320%అ% (రూ. 43.50 లక్షలు), మెర్సిడెస్-బెంజ్ %+ూజు% (రూ. 1.02 కోట్లు), మిత్సుబిషి పజెరో స్పోర్ట్ (రూ. 29.96 లక్షలు), ల్యాండ్ రోవర్ డిస్కవరీ స్పోర్ట్ (రూ. 75.59 లక్షలు) వంటి లగ్జరీ కార్లు ఉన్నాయి. అలాగే తమన్నా ఎన్నో బ్రాండ్స్ కు అంబాసిడర్. స్కిన్, బ్యూటీ, కాస్మోటిక్స్ వంటి ఉత్పత్తులకు ప్రచారకర్తగా వ్యవహరిస్తుంది. తమన్నా గత సంవత్సరం ఒక్కో సినిమాకు రూ. 3 కోట్లు తీసుకుంది. ఇప్పుడు ప్రతి సినిమాకు 4 కోట్లు వసూలు చేస్తుంది. తమన్నా భాటియా కేవలం సినిమా స్టార్ మాత్రమే కాదుబీ ఆమె ఒక బ్రాండ్,

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794